
నవతెలంగాణ 1
హైదరాబాద్
బుధవారం 15 ఫిబ్రవరి 2023

18న సరికొత్త కూచిపూడి నృత్య నాటిక ఆముక్తమాల్యద

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



ఈ నెల 18వ తేదీ సాయంత్రం 6:30 గంటలకు లక్డీకాపూల్, రవీంద్రభారతిలో అభినయవాణి నృత్య నికేతన్, రిందా శరణ్య సంయుక్త ఆధ్వర్యంలో 'సరికొత్త కూచిపూడి నృత్య నాటిక ఆముక్తమాల్యద'ను ప్రదర్శించనున్నట్టు ప్రముఖ నాట్య గురువు డాక్టర్ యశోద ఠాకూర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 500 ఏండ్ల క్రితం కృష్ణదేవరాయలు విరచించిన పంచ మహా కావ్యాల్లో ఒకటైన ఆముక్తమాల్యద ప్రత్యేకమైన మత, రాజకీయ ఇతివృత్తాలను తెలియజేస్తుందన్నారు. ఆముక్తమాల్యద ఒక ఉన్నత శ్రేణి తెలుగు గ్రంథం అనీ, దాని ప్రధాన కథనంలో ఇమిడి ఉన్న కథ 'ఆండాళ్' ఈ గొప్ప సాహిత్య సౌందర్యాన్ని ప్రదర్శన, కళారూపంలో ఈ నృత్య నాటకం ప్రదర్శిస్తుందన్నారు. తెలుగు నెలకు చెందిన గొప్ప సాహిత్య సాంస్కృతిక వారసత్వంలో మునిగిపోవడానికి, మన ప్రతిభవంతులైన కళాకారుల మనోహరమైన ప్రదర్శనను చూడటానికి అందరిని తాము ఆహ్వానిస్తున్నట్టు ఆయన తెలిపారు.

ముషీరాబాద్ తహశీల్దార్‌తో కార్పొరేటర్ హేమ భేటీ

నవతెలంగాణ-ఓయూ



ముషీరాబాద్ తహసీల్దార్ అయ్యప్పతో సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారసిగూడలో ప్రభుత్వ అధీనంలో ఉన్న ఖాళీ స్థలంలో యూపీహెచ్‌సీ నిర్మించాలనే ఆలోచన ఉందనీ, తమకు ప్రభుత్వ నిబంధనలతో భూమిని అందజేయాలని తహశీల్దార్‌ని కోరారు. పెండింగ్‌లో ఉన్న పెన్షన్ మంజూరు అయ్యేలా కృషి చేయాలని కోరారు. కొంత మంది పాత పెన్షన్ లబ్దిదారులకు గుర్తింపు కార్డులు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదనీ, ఆధార్ కార్డు జిరాక్స్‌ను ముషీరాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని కోరారు. కొత్త పెన్షన్ లబ్దిదారులకు పెన్షన్ పడని వారు కేవైసీ ఫాం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉంటుందనీ, దాన్ని బ్యాంకులో ఇవ్వాలని కోరారు.

లాల్‌దర్వాజ ఆలయాభివృద్ధికి స్థానికులు సహకరించాలి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-సిటీబ్యూరో



పాతబస్తీలోని లాల్ దర్వాజ శ్రీసింహవాహిని అమ్మవారి ఆలయ అభివృద్ధికి స్థానిక ప్రజలు సహకరించాలని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. మంగళవారం మాసాబ్ ట్యాంక్‌లోని తన కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ విస్తరణ కోసం సేకరించాల్సిన స్థలాల యజమానులతో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎమ్మెల్యే బలాలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల చరిత్ర కలిగిన ఆలయాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తామని గతంలో సీఎం కేసీఆర్ ప్రకటించారని, ప్రస్తుతమున్న ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలనే ఆలోచనతోనే ఆలయాన్ని ఆనుకొని ఉన్న కొన్ని నిర్మాణాలను సేకరించడం కోసం గుర్తించినట్టు చెప్పారు. సంబంధిత స్థలాల యజమానులకు ప్రభుత్వం తగిన న్యాయం జరిగే విధంగా పరిహారం అందిస్తుందని, ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం రూ.9 కోట్లు విడుదల చేసినట్టు వివరించారు. ప్రభుత్వం చేపట్టే ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులకు సహకరించడం ద్వారా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతియేటా బోనాల ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని, ప్రభుత్వం భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఏర్పాట్లు చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. అదేవిధంగా సర్కారు తరఫున పట్టువస్త్రాలనూ సమర్పిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న స్థల యజమానులు మంత్రి పిలుపుతో సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టడం పట్ల కమిటీ సభ్యులు మంత్రిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మెన్ సురేందర్, సభ్యులు రాజ్ కుమార్, బద్రినాథ్, జగదీశ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదాన్ని అరికట్టడంలో మోడీ ప్రభుత్వం విఫలం

- ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ దిడ్డి సుధాకర్
- ట్యాంక్‌బండ్ వద్ద అమరవీరులకు నివాళి

నవతెలంగాణ-అడిక్‌మెట్/సిటీబ్యూరో



దేశ సరిహద్దు భద్రతతోపాటు ఉగ్రవాదాన్ని అరికట్టడంలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ దిడ్డి సుధాకర్ అన్నారు. భద్రతా సిబ్బందిపై వరుసగా దాడులు జరుగుతుంటే ప్రధాని మోడీ "మూగ ప్రేక్షకుడిగా" మిగిలిపోవడం సిగ్గు చేటన్నారు. నాలుగేండ్ల క్రితం ఇదే రోజు పుల్వామా ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన 40 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సిబ్బందిని స్మరించుకుంటూ ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ శాఖ ట్యాంక్ బండ్, యుద్ధ ట్యాంక్ వద్ద మంగళవారం కొవ్వొత్తులు వెలిగించి పుల్వామా అమరవీరులకు నివాళ్లర్పించింది. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ మోడీ, అమిత్ షా అమర సైనికుల త్యాగాలను ఎన్నికల స్వప్రయోజనాలకు మాత్రమే వాడుకుంటున్నారనీ, వారు దేశ భద్రత, శాంతి స్థిరత్వానికి సంబంధించినవి ఏవి పట్టించుకోరన్నారు. సాయుధ దళాలను రాజకీయం చేయడం ద్వారా దేశభక్తి తరంగాన్ని సాధారణ ఎన్నికలలో ఉపయోగించి మూడోసారి అధికారంలోకి రావడానికి చేసే మోడీ ప్రయత్నాలను తిప్పికొడతామన్నారు. కాశ్మీర్‌ను తీవ్ర సంక్షోభంలోకి నెట్టడంలో మోడీ ఘోర వైఫల్యం దేశంలోని అన్ని రంగాల్లో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. సైనిక అమరవీరుల త్యాగాలను బీజేపీ రాజకీయం చేస్తే ఉరుకునేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు రాములు గౌడ్, శోభన్ భూక్యా, నేతలు డా.హరి చరణ్, టి.రాకేష్ సింగ్, ఆఫ్జల్, మొహమ్మద్ మజీద్, జైసింగ్, అల్లాఉద్దీన్, సయ్యద్ సలావుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ ఉద్యోగులకు మున్సిపల్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు పెంచాలి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రజల ఆరోగ్యం కాపాడుతూ పని చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాల పెంపు విషయంలో ఉదాసీనంగా వ్యవహరించడం అత్యంత దారుణం అని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ యూసఫ్ అన్నారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ల కార్మికుల జీతాలు 2014 నుంచి ఇప్పటి వరకు మూడు సార్లు పెంచి గ్రామ పంచాయతీ కార్మికులకు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీ ఉద్యోగులకు మున్సిపల్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. మంగళవారం హిమాయత్ నగర్ లోని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ ఉద్యోగులకు మున్సిపల్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘం (ఏఐటీయూసీ) ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా మహమ్మద్ యూసఫ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికుల్లో 90 శాతం మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారేననీ, ఏండ్లుగా గ్రామాల్లో నీటి సరఫరా, డ్రైనేజీల శుభ్రతతో పాటు అన్ని పనులు చేస్తున్నారనీ, మల్టీపర్పస్ విధానాన్ని సవరించి పాత పద్ధతిలో క్యాటగిరిల ప్రకారం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించి, పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా గ్రామ పంచాయతీ ఉద్యోగులకు వేతనాలు పెంచాలని కోరారు. కార్మిక చట్టం ప్రకారం పండుగ, జాతీయ, ఆర్జిత, వారాంతపు సెలవులు అమలు చేసి, 2021 జనాభా ప్రాతిపదికన ప్రతి 500 మంది జనాభాకు ఒక కార్మికుడి లేదా కార్మికురాలుని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. వేతనాలు పెంచడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, ఎనిమిది గంటల పని దినం, సెలవులు, మెటర్నరీ లీవులు, గ్రాట్యుటీ, ప్రమాద బీమా లాంటి చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల ఉదాసీన వైఖరి కొనసాగిస్తే సమ్మె బాట పట్టేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ధర్నా అనంతరం వారు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ హనుమంత రావుకు అందజేశారు. ఈ ధర్నాలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి.నరసింహరెడ్డి, ప్రధాన కార్యదర్శి బి.వెంకట రాజాం, కార్యనిర్వాహక అధ్యక్షులు కె.జయచంద్ర, ఉప ప్రధాన కార్యదర్శి పిట్టల బాలయ్య, రాష్ట్ర నాయకులు అమర్ నాథ్, బి.దాస్, ఈశ్వర్, యాదగిరి పాల్గొన్నారు.

మిస్ హైనెస్ అందాల పోటీల కర్టెన్ రైజర్ కార్యక్రమం

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



ప్రముఖ ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ శ్రేయాస్ మీడియా ఆధ్వర్యంలో మిస్ హైనెస్ అందాల పోటీల కర్టెన్ రైజర్ కార్యక్రమం మంగళవారం జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 36లోని ఎఫ్ హౌజ్‌లో సందడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్యాషన్ షో ఉర్రూతలూగించింది. విభిన్నమైన వస్త్రాధారణతో ముద్దుగుమ్మలు ర్యాంప్‌పై హొయలొలికించారు. అందచందాలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఇప్పటిదాకా సినిమా, లైఫ్‌స్టైల్ ఈవెంట్స్ మేనేజ్‌మెంట్ సంస్థగా పేరు సంపాదించుకున్న తాము, ఫ్యాషన్ రంగంలోకి అడుగిడుతున్నామని శ్రేయాస్ మీడియా అధినేత శ్రీనివాస్ తెలిపారు. ఈ ఏడాది మార్చిలో దుబాయ్ వేదికగా ఫైనల్స్ జరుగుతాయనీ దేశంలోని వివిధ నగరాలకు చెందిన మోడల్స్ ఈ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఫ్యాషన్‌షోకు సంబంధించిన క్రౌన్‌ను లాంచ్ చేశారు.



బీజేపీ ఓబీసీ మోర్చా మహంకాళి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నడిగొప్ప శ్రీనివాస్

నవతెలంగాణ-ముషీరాబాద్

భారతీయ జనతా పార్టీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడిగా నడిగొప్ప శ్రీనివాస్ నాయి నియమితులయ్యారు. ఆయనను జిల్లా అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్ యాదవ్ నియమించారు. ఈ సందర్భంగా రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ రవి చారి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఓబీసీలను చైతన్యం చేస్తూ వారి అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్, బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ రమేష్ రామ్, రాంనగర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేటను నగరంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతా

నవతెలంగాణ-అంబర్‌పేట



అంబర్‌పేటను నగరంలోనే అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం కాచిగూడ డివిజన్ పరిధిలోని కాశీరాం జీరా లైన్‌లో రూ.25 లక్షలతో చేపట్టిన డ్రయినేజీ పైప్ లైన్ పనులకు ఎమ్మెల్యే కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, డాక్టర్ శిరీష యాదవ్, డాక్టర్ ఓం ప్రకాష్‌తో కలిసితో శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే పాదయాత్రగా పర్యటించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సానుకూలంగా స్పందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాలుగా మేలు చేసే పనులను చేస్తోంద న్నారు. పాదయాత్ర సందర్భంగా ప్రజలు కోరిన విధంగా వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. వర్షం లేదా వరద వచ్చినప్పుడు బస్తీ వాసుల ఇండ్లల్లోకి వస్తున్న నీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా ప్రత్యేక వరద నీటి పైప్ లైన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ నిచ్చారు. ప్రజల విజ్ఞప్తి మేరకు వీధి మొదట్లో ఉన్న డంపింగ్ యార్డ్‌ను అక్కడి నుంచి వేరే చోటుకు మార్పి స్తానని తెలిపారు. అక్కడే ఉన్న సంబంధిత అధికారులకు, పై సమస్యలు తీర్చే విధంగా చర్యలు చేపట్టాలనీ, ఇప్పుడు కాశీరాం జీరా లైన్లో వేస్తున్న డ్రైనేజ్ పైప్ లైన్ పనులు పూర్తయిన వెంటనే, దానిపై రోడ్డు వేయాలని ఆదేశించా రు. ఈ సందర్భంగా తమ సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నందుకు కాశీరాం జీరాలైన్ వాసులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కాచి గూడ డివిజన్ అధ్యక్షులు ఎర్ర భీష్మ దేవ్, సీనియర్ నాయ కులు దాత్రిక్ నాగేందర్ బాబ్జి, ప్రధాన కార్యదర్శి కె.సదా నందు, స్థానిక నాయకులు బబ్లు సింగ్, అంటో, మన్నే శ్రీనివాస్ యాదవ్, బద్దుల శ్రీకాంత్ యాదవ్, సచిన్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అర్చక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అనంతరం మొదటి సారిగా అర్చక సంక్షేమ నిధి ఏర్పాటుచేయడం అభినందనీయమని అర్చక వెల్ఫేర్ బోర్డు సభ్యుడు కాండూరి కృష్ణమాచారి అన్నారు. దేవాదాయశాఖ కమిషనర్ అనిల్ కుమార్ అర్చక బోర్డు నూతన కమిటీని ప్రకటించారు. బోర్డు సభ్యులుగా చిలకమర్రి శరవణ కుమారాచార్యులు, ఉద్యోగ తరఫున కాండూరి కృష్ణమాచారి, ధూప, దీప నైవేద్యం అర్చకుడు జక్కాపురం నారాయణస్వామిలను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణమాచారి మాట్లాడుతూ తెలంగాణలో ఇప్పటి వరకు అర్చక వెల్ఫేర్ బోర్డు లేకపోవడంతో అర్చక, ఉద్యోగులకు వచ్చే ప్రయోజనాలు అందకుండా పోయాయన్నారు. రాష్ట్రంలోని అర్చకుల సమస్యలు తెలుసుకున్న సీఎం కేసీఆర్ నూతనంగా వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయడంతో ఇక ముందు సమస్యలు తీరుతాయన్నారు. బోర్డులో ప్రాతిని థ్యం కల్పించినందుకు సీఎం కేసీఆర్‌కు మంత్రులు కేటీఆర్, ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కేవీరమణాచారి, దేవాదాయశాఖ కమిషనర్ అనిల్ కుమార్, బోర్డు ఏర్పాటుకు సహకరించిన పరాశరం రవీంద్రాచారి, గంగు ఉపేంద్ర శర్మ, చింతపట్ల బదరీనాథాచార్యులుకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన బోర్డు మూడేండ్ల పాటు కొనసాగుతుందన్నారు. ఈ వెల్ఫేర్ బోర్డులో అర్చక ఉద్యోగుల కుటుంబాల సంక్షేమానికి వివిధ స్కీమ్స్, హెల్త్ కార్డు గ్రాట్యూటీ పెంపుదల, కాంట్రి బ్యూషనరీ బెనిఫిట్ వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చూస్తామన్నారు. దేవదాయ శాఖర్, సీఎం కేసీఆర్ ప్రభుత్వ ప్రతిష్ట పెరిగే విధంగా కృషి చేస్తామన్నారు. బోర్డు మొదటి సమావేశం ఈ నెల 16వ తేదీన నవీన్ మిట్టల్ సమక్షంలో జరుగుతుందని తెలిపారు.



ముషీరాబాద్ సర్కిల్ 15 నూతన జీహెచ్ఎంసీ డీఎంసీగా నియమితులైన డాక్టర్ తిప్పర్తి యాదయ్య ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఎంసీకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ-ముషీరాబాద్



ఇటీవల శాసన మండలి డిప్యూటీ చైర్మెన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన బండ ప్రకాష్‌ను టీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి పి.నారాయణ నేతృత్వంలో మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ-ముషీరాబాద్

గురుకుల పాఠశాల హాస్టల్ కాలేజీ విద్యార్థుల మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లను పెంచాలి



నవతెలంగాణ-అడిక్‌మెట్

8 లక్షల మంది కాలేజీ గురుకుల పాఠశాల హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు, 16 లక్షల మంది విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను వెంటనే పెంచాలని రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. మంగళవారం విద్యానగర్ బీసీ భవన్ లో విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వేముల రామకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు జీలపల్లి అంజి, పగిళ్ల సతీష్ అధ్యక్షతన 33 జిల్లాల విద్యార్థి సంఘం నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడారు. ఐదేండ్ల క్రితం ఆనాటి ధరల ప్రకారం నిర్ణయించిన మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లే నేటికీ కొనసాగిస్తున్నారన్నారు. నిత్యావసర ధరలు మూడు రెట్లు పెరిగాయనీ, ఇలా పెరగడంతో హాస్టల్ గురుకుల పాఠశాల విద్యార్థులకు నాసిరకం ఆహారం పెడుతున్నారని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన ప్రభుత్వానికి రాకపోవడం దుర్మార్గం అన్నారు. సంబంధిత మంత్రులు, కమిషనర్లు ఒక్క రోజు కూడా హాస్టళ్లను సందర్శించి విద్యార్థుల సాధక బాధలు తెలుసుకోవడం లేదన్నారు. పోరాడకపోతే హాస్టళ్ల పరిస్థితి మెరుగుపడే అవకాశం లేదన్నారు. ఉద్యోగుల జీతాలు రెండుసార్లు పెంచారనీ, ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు మూడు రెట్లు పెంచారు కానీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల మెస్ చార్జీలు, స్కాలర్ షిప్‌లు పెంచకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 295 బీసీ కాలేజీ హాస్టళ్లకు 321 బీసీ గురుకుల పాఠశాలలకు ఒక్కదానికి కూడా సొంత భవనం లేదన్నారు. దొరల కార్లు తిరగడానికి ఫ్లైఓవర్లు, స్కై ఓవర్స్‌ను రూ.వేల కోట్లు వెచ్చించి కడుతుంటే చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించే విద్యార్థుల హాస్టల్లను బర్రెలదొడ్డి వలె ఉంచుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను రూ.1500 నుంచి రూ.3 వేలకు పెంచాలనీ, పాఠశాల హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీలను రూ.950 నుంచి రూ.2వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు రెండేండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు రూ.3,500 కోట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అనంతయ్య, తిరుపతయ్య నిఖిల్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం భావి తరాల దిక్సూచి



- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

నవతెలంగాణ-అడిక్‌మెట్

భారత రాజ్యాంగం భావి తరాల దిక్సూచి అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, తెలంగాణ వైద్య సేవలు, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తెలంగాణ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీని లోయర్ ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ భవన్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా గాయకుడు గద్దర్, మాస్టారు జి.సంఘ అధ్యక్షులు సుదర్శన్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సంఘాన్ని ప్రజల కోసం నడిపించాలన్నారు. చిన్న చిన్న సంఘాలు ఏర్పాటు అవడం వల్ల ఇబ్బందులు వస్తాయన్నారు. భావి తరాల దిచ్సూచి భారత రాజ్యాంగం అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టును దుర్వినియోగం చేయవద్దని సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎన్నో అవమానాలు, బాధలు అనుభవించి ఎన్నో పుస్తకాలు చదివి మనకు ఎంతో పవిత్రమైన రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. అలాంటి రాజ్యాంగంలో ఉన్న హక్కుల సాధన కోసం నిర్మొహమాటంగా పోరాడాలని పిలుపునిచ్చారు. బస్తీలలో ఉండే పేద పిల్లలు పనికి కాదు బడికి వెళ్లాల్సిందిగా కోరారు. ప్రతి ఒక్కరూ ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు డాక్టర్లు ఇంజినీర్లు కావాల్సిందిగా ఆకాంక్షించారు. ప్రతి తల్లిదండ్రులు కష్టపడి తమ పిల్లలను జ్ఞాన శిఖరాలను అధిరోహించే విధంగా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ ఉపాధ్యక్షులు రుద్రారం శంకర్, పరంజ్యోతి, దాసరి రవీందర్ దాసరి రవీందర్, కురుమ మహేందర్, అశోక్, సెల్వరాజ్, యాదగిరి, శివశంకర్, దర్గా కరుణాకర్, బాబు, తదితరులు పాల్గొన్నారు.



సామాజిక అంతరాల మీద తెలుగు గడ్డ మీద మొదట కలబడ్డ యోధుడు భాగ్యారెడ్డి వర్మ

- ఓయూ తెలుగు విభాగం హెడ్ ప్రొ.కాశీం

నవతెలంగాణ-ఓయూ

మూడనమ్మకాలు, దేవదాసి, జోగినీ వ్యవస్థ లపై హైదరాబాద్ సంస్థానంలో మొట్ట మొదట పోరాడిన సామజిక యోధుడు భాగ్యరెడ్డి వర్మ అని ఓయూ తెలుగు విభాగం హెడ్ ప్రొ.కాశీం అన్నారు. మంగళవారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట ఓయూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భాగ్యోదయం పాఠం చెబుతూ కాశీం సార్ అన్నారు. స్వేచ్ఛ జేఏసీ, ఓయూ విద్యార్థి సంఘాల నిర్వహించారు. గత సెప్టెంబర్ నిజామాబాద్ లోని కోటగిరి టీచర్ మల్లికార్జున్ ఇదే పాఠాన్ని హై స్కూల్ లో బోధించి నందుకు, అందులో మూడ నమ్మకాల మీద విద్యార్థులకు వివరంగా చెప్పడాన్ని జీర్ణించుకోని కొందరు వీహెచ్‌పీ, బీజేపీ మూర్ఖులు దుండగులు దాడి చేశారన్నారు. అతని మీద దాడి చేసిన నేపథ్యంలో అదే పాఠాన్ని నేడు ఓయూలో బహిరంగంగా బోధించామని విద్యార్థులు పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రాంతంలో 20వ శతాబ్దం ప్రారంభం వరకూ దళితులు హైదరాబాద్‌లో కూడా అంటరానితనాన్ని పాటించడం చాలా మూర్ఖంగా వ్యవహరిస్తున్నారన్నారు. చదువులకు దూరం చేశారనీ, అందుకే వీరికి చదువులకు పాఠశాలలు లేక, ఉన్నవని అందుకే వారికి సొంతంగా భాగ్య రెడ్డి వర్మ ఏర్పాటు చేసి తోడ్పాటు నందించాడన్నారు. ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ జేఏసి నాయకులూ ఝాన్సీ, విజయ్ కుమార్, అధం రాజు, రషీద్ ద్రావిడ్, వహీద్, స్కై లాబ్ బాబు, శోభారాణి, ధనలక్ష్మి, అషుధ వేణు, ఓయూ విద్యార్థి సంఘాలు నాయకులు ఆర్.ఎల్ మూర్తి, రవి నాయక్, అంజనేయులు, సత్య, ఉదయ్, అఖిల్, సుమంత్, రామటెంకి శ్రీను, ఆనంద్ శర్మ కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

విఠల్‌కు ఎన్టీఆర్ శ్రమశక్తి అవార్డు ప్రదానం గర్వకారణం

నవతెలంగాణ-బంజారాహిల్స్



సంఘసంస్కర్త, భారతీయ జీవిత బీమా సంస్థలు చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్‌గా సేవలందిస్తున్న కౌటికె విఠల్‌కు ఎన్టీఆర్ శ్రమశక్తి అవార్డును ప్రదానం చేయడం గర్వకారణం అని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ సభ్యులు తెలిపారు. మంగళవారం ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కౌటికె విఠల్‌కు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన ఎమ్మెల్సీ దయానంద్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ చైర్మన్ బాబురావు, గ్లోబల్ అధ్యక్షులు తంగుటూరి రామకృష్ణ మాట్లాడుతూ కౌటికె విఠల్ తన 23వ ఏట జీవిత బీమా ఏజెన్సీలో వృత్తిని ప్రారంభించి దేశంలోనే మొదటి స్థానాన్ని సంపాదించడం ఎంతో గొప్ప విషయమన్నారు. బీమా రంగంలో దేశంలోని ఉన్న ఏజెంట్లకు సలహాలు, సూచనలు, వ్యాపార మెలకువలు నేర్పుతూ ఎంతో గొప్ప స్థానాన్ని సంపాదించారని కొనియాడారు. ఇటీవల కాలంలో శృతిలయ ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవంలో ఆయనకు సిల్వర్ క్రౌన్ తో పాటు ఎన్టీఆర్ శ్రమశక్తి బిరుదును ప్రదానం చేయడం గర్వకారణం అన్నారు. అలాంటి వ్యక్తిని అభినందించుకోవడం తమ బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రపంచ ఆర్య వైశ్య మహాసభను మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 2002లో ప్రారంభించినట్టు తెలిపారు. దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం మహాసభ 50 దేశాలలో తమ కార్యకలాపాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ ఏడాది దుబాయిలో ఇంటర్నేషనల్ కన్వెన్షన్ పేరుతో భారీ సమావేశం నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాసభ ప్రధాన కార్యదర్శి రమణయ్య కోశాధికారి రామారావు, ముఖ్య సలహాదారులు చింతల శ్రీనివాస్, మహాసభ ప్రతినిధులు నరసింహ గుప్తా, మల్లికార్జున్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణను బాధ్యతగా తీసుకోవాలి

- రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



పర్యావరణ పరిరక్షణను బాధ్యత ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య సూచించారు. ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ బృందం సోమవారం ఆర్.కృష్ణయ్యను కలిసి సంస్థ రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ మనిషి నిర్లక్ష్యం, ఉదాసీనత కారణంగా ప్రకృతి సహజ స్థితి కోల్పోయి విపత్తులకు నిలయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ విపత్తులను నిలువరించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్విరాన్ సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్ మెంట్ కౌన్సిల్ గౌరవ అధ్యక్షులు ఉప్పల వెంకటేష్ గుప్త, వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.సి.హెచ్.రంగయ్య, సభ్యులు అవినాష్, సీనియర్ పాత్రికేయులు లక్ష్మణ్, టీవీ నటుడు టి.వి రమణ, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్‌ను కలిసిన విటరన్స్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు



నవతెలంగాణ-ఓయూ

విటరన్స్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మంగళవారం నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డిలను తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. లాలాపేట్ ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో టేబుల్ టెన్నిస్ ఆటగాళ్లకు అవసరమైన కనీసం సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతిరోజూ 65 మంది ఆటగాళ్లు టేబుల్ టెన్నిస్ ప్రాక్టీస్ చేస్తున్నారనీ, కొంతమంది టేబుల్ టెన్నిస్ నేర్చుకోవడానికి ఉత్సాహం చూపుతున్నారనీ, వీరికి అవసరమైన రెండు ప్రాక్టీస్ హాల్స్‌ను ఏర్పాటు చేయాలనీ, సందర్శకులు, ఆటగాళ్లకు ఎలాంటి ఇబ్బంది అసౌకర్యం కలగకుండా అవసరమైన టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని విన్నవించుకున్నారు. ఈ టేబుల్ టెన్నిస్ ఆటను యువతలో విస్తృత ప్రచారం చేసి ఆటను మరింత ఎక్కువ మందికి చేరే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. డిప్యూటీ మేయర్ స్పందిస్తూ టేబుల్ టెన్నిస్ ఆటకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సదుపాయాలను కల్పిస్తాననీ, టాయిలెట్స్ కూడా ఏర్పాట అయ్యేలా చూస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కాటన్ కృష్ణ, సెక్రెటరీ విట్టల్ బేతి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ మల్కాజిగిరి

బుధవారం 15 ఫిబ్రవరి 2023 | 2

సైనిక్‌పురి డివిజన్ కార్యాలయం ముందు విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ ధర్నా



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సైనిక్‌పురి ఆఫీసులో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు. ప్రొబేషన్ కాలం పూర్తి కావస్తున్న కారణంగా సీనియారిటి ప్రకారం ప్రమోషన్ ఇవ్వాలని, అర్టిసన్స్ అందరికీ ఎస్.ఓ.ఏ తగ్గకుండా పీఆర్సీ ఇవ్వాలని, స్పెషల్ ఆఫ్‌లను బేసిక్‌లో కలుపుకొని పీఈఈ అమలు చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సిహెచ్. వెంకట్ రెడ్డి, రంగు జానయ్యగౌడ్, సర్కిల్ కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి, డివిజన్ కార్యదర్శి మోహన్‌రావు, నరేష్‌గౌడ్, మల్లారెడ్డి, భాస్కర్, కమల, నవీన్, యాదగిరి, హరి, కరుణాకర్, ఎ.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు పర్యవేక్షించిన కార్పొరేటర్

నవతెలంగాణ-నాచారం

నాచారం డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్‌లో రూ.10లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్లోని అన్ని కాలనీలలో దశలవారీగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తీసుకువెళ్తున్నట్లు పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్, బీఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్, విఠల్ యాదవ్, రాజబాబు, కట్ట బుచ్చిగౌడ్, పాండు నాయక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన మంత్రి తలసాని

నవతెలంగాణ-బేగంపేట

అమ్మా ఎట్లున్నావ్... బాగున్నా బిడ్డా, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మంగళవారం బన్సీలాల్‌పేట డివిజన్ ఐడీహెచ్ కాలనీలో పర్యటన సందర్భంగా కంటి వెలుగు శిబిరంలో పలువురిని ఆప్యాయంగా పలకరించారు. ముందుగా ఐడీహెచ్ కాలనీలో మంత్రి తన వ్యక్తిగత నిధులతో చేపట్టే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులను శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం స్థానిక కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి అక్కడికి వచ్చిన పలువురు వృద్ధులను పలకరించారు. కంటి వెలుగు కార్యక్రమం చేపట్టడం పట్ల తమ సంతోషాన్ని మంత్రి ఎదుట వ్యక్తపరిచారు. మీ బస్తీలు, కాలనీలోని ప్రజలు అందరూ కంటి పరీక్షలు చేయించుకొనేవిధంగా తెలియజెప్పాలని మంత్రి శిబిరానికి వచ్చిన వారికి సూచించారు. హైదరాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు 2.22లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించి 82,365 మందికి కళ్ళద్దాలు అవసరమని గుర్తించి అందజేసినట్లు చెప్పారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని



సందర్శించి, వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా అని ఆసుపత్రికి వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జిమ్‌ను సందర్శించి పరిశీలించారు. జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అక్కడి నుండి బండమైసమ్మ నగర్‌కు చేరుకొని మంత్రి వ్యక్తిగత నిధులతో చేపట్టిన ఆర్చి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట్, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ జీఎం రమణారెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాజు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌తోనే బీసీలకు సముచిత స్థానం



శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండాప్రకాశ్

నవతెలంగాణ-జవహర్‌నగర్

బీఆర్ఎస్‌తోనే బీసీలకు రాజకీయంగా సముచిత స్థానం చేకూరుతుందని శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాశ్ అన్నారు. డిప్యూటీ చైర్మెన్‌గా ఎన్నికైన బండా ప్రకాశ్‌ను మంగళవారం జవహర్‌నగర్ ముదిరాజ్ సంఘం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండా ప్రకాశ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ముదిరాజ్లకు పెద్దపీట వేస్తుందని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, చదువుతోనే సమాజ నిర్దేశకులు అవుతారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే కులవృత్తులు, కళలను వెలుగులోకి తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా ముదిరాజ్ సంఘం యూత్ అధ్యక్షుడు అనిల్ ముదిరాజ్, సీనియర్ నాయకులు రొయ్యల క్రిష్ణయ్య ముదిరాజ్, భూమా పోలు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ మహరాజ్ సేవలు మరువలేనివి

రాష్ట్ర గిరిజన, స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గంలోని, చర్లపల్లి డివిజన్ 2లోని, చక్రిపురం క్రాస్ రోడ్‌లో శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 284వ జయంతి ఉత్సవాల సందర్భంగా గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ సేవలు మరువలేనివని రాష్ట్ర గిరిజన, స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సీఎం కేసీఆర్‌కు బంజారాల పట్ల అపారమైన గౌరవం ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సేవాలాల్ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని అన్నారు. గత ప్రభుత్వాలు గిరిజనులను ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం, గిరిజనులను సర్పంచ్‌లుగా, నాయకులుగా ఎదిగేలా తోడ్పాటును అందించామని మంత్రి తెలిపారు. హైదరాబాద్ నగర నడిబొడ్డున ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ బంజారాభవన్ ఏర్పాటు చేసి గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచారు. గతంలో అనేక సమస్యలతో గిరిజనులు ఇబ్బందులు పడేవారని, అలాంటిది తమ ప్రభుత్వం వచ్చాక 24 గంటల ఉచిత విద్యుత్ సౌకర్యంతో పాటు, మిషన్ భగీరథ తాగునీరు, తాండలకు బీటి రహదారులతోపాటు 10 శాతం గిరిజన రిజర్వేషన్ పెంచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా గిరిజన రిజర్వేషన్ అమలై 56 ఏండ్లు గడుస్తున్నా, ఇప్పటికీ ఏడున్నర శాతమే రిజర్వేషన్ అమలవుతుందని, ప్రస్తుతం గిరిజన జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ పెంచాలని మంత్రి సత్యవతి రాథోడ్ డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో సంత్ సేవాలాల్ విగ్రహాన్ని ఏర్పాటుతోపాటు, సేవాలాల్ జయంతిని కేంద్రం అధికారికంగా నిర్వహించాలన్నారు. గిరిజనుల పట్ల కపట ప్రేమను నటిస్తున్న బీజేపీకి గిరిజన ప్రజలు తప్పకుండా బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, కార్పొరేటర్ శిరీష సోమశేఖర్, చిలకా నగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ కార్పొరేటర్ గొల్లూరు అంజయ్య మేడ్చల్ జిల్లా లంబాడి ఐక్యవేదిక అధ్యక్షులు హనుమంతు నాయక్, రాష్ట్ర నాయకులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, గిరిజన నాయకులు శంకర్ నాయక్, జగన్, ధన్ జి, నరసింహ, జమ్ లా, శంకర్, హరియా, వాలియా తదితరులు పాల్గొన్నారు.

ఇంటి బిల్లులు తగ్గించాలని వినతి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

నాగారం మున్సిపాలిటీ పరిధిలో ఇంటి బిల్లులు అధికంగా విధిస్తుండటంతో ప్రజలకు భారం తగ్గించాలని కోరుతూ నాగారం మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డికి నాగారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు బుద్ధవరం వేణుగోపాల్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ఆర్సీసీ స్క్వేర్ ఫీట్ ధర 1100 ఉండగా మున్సిపాలిటీ వారు 1250 తీసుకుంటుండటంతో ప్రజలకు అధిక భారం అవుతుందని కమిషనర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ లక్ష్మీ వేణుగోపాల్, జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు నక్క కిషోర్ గౌడ్, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి మధుగౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు నాగరాజు, రవీందర్ రెడ్డి, మున్సిపల్ బీజేవైఎం అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, మున్సిపల్ కిసాన్ మోర్చా అధ్యక్షులు లక్ష్మారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు మునీశ్వర్ రెడ్డి, జంగారెడ్డి, అక్కల సురేష్, కుసుమల మల్లేష్, రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



త్రిపురలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలి

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య**

నవతెలంగాణ-కాప్రా

త్రిపురలో జరిగే ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య కోరారు. మంగళవారం మేడ్చల్ జిల్లాలోని ఈసీఐఎల్ చౌరస్తాలో గల రౌండ్ బిల్డింగ్ లైన్స్ క్లబ్ హాల్ నందు సీపీఐ(ఎం) మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి అధ్యక్షతన త్రిపుర సంఘీభావ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన వీరయ్య మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో గెలిచి బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి త్రిపుర రాష్ట్రంలో తీవ్రమైన హింసాకాండ కొనసాగుతున్నదని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలపై, ప్రజలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పారు. పోలీసుల అండదండలతో బీజేపీ ఈ దౌర్జన్యాలకు పాల్పడుతున్నదని ఆయన విమర్శించారు. బీజేపీ గత ఎన్నికల్లో అనేక దౌర్జన్యాలకు పాల్పడి అధికారంలోకి వచ్చిందని.. అప్పటి నుంచి ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కుతూ, ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కనీసం తమ నియోజకవర్గాలలో కూడా తిరగకుండా దౌర్జన్యాలకు పాల్పడుతున్నదని అన్నారు. త్రిపుర కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడు కూడా రాష్ట్రంలో తిరగలేనటువంటి పరిస్థితి ఉందన్నారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రిపై కూడా దాడులకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. మహిళలపై ఎన్నడూ లేనటువంటి విధంగా హత్యలు, లైంగికదాడులకు పాల్పడుతున్నారని, వందలాది సీపీఐ(ఎం) ఆఫీసులను తగలబెట్టడం, ధ్వంసం చేయడం లాంటి సంఘటనలకు పాల్పడుతున్నారని చెప్పారు. చివరికి ఎన్నికల కమిషనర్ రాష్ట్రానికి వస్తే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరపాలని కోరడానికి ప్రతిపక్ష పార్టీలు వెళ్లగా వారిపై కూడా బీజేపీ కార్యకర్తలు దౌర్జన్యం చేయడం జరిగిందని మండిపడ్డారు. ఒకపక్క మోడీ ప్రతిష్ట రోజు రోజుకి దిగజారుతుండగా త్రిపురలో ఏదో రకంగా ఎన్నికల్లో గెలిచి ప్రజల దృష్టి మరల్చడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దేశంలో ఇతర ప్రాంతాల్లోని కాశ్మీర్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మహిళలపై, ఎస్సీ, ఎస్టీలపై దాడులు పెరిగిపోతున్నాయని తెలిపారు. దేశంలోని ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు అందరూ దీనిని ఖండించాలని, బీజేపీని మళ్లీ అధికారంలోకి రాకుండా ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. లేదంటే దేశ భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మాజీ నగర కార్యదర్శి పీఎస్ఎన్ మూర్తి, జిల్లా కార్యదర్శి పి.సత్యం, జె.చంద్రశేఖర్, అశోక్, పి.వెంకట్, జి.శ్రీనివాసులు, కె.వెంకట్, ఎం.శ్రీనివాసరావు, బి.నరసింగరావు, శారద, సఫియా, శ్రీమన్నారాయణ, సోమయాచారి, పి.బి.చారి, జి.యాదగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కిరాణా షాపుకు వెళుతున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన నేరేడ్ మెట్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. ముషీరాబాద్ గాంధీ నగర్‌కు చెందిన దండెంపల్లి సైదులు (40) కూలీ పనిచేస్తుంటాడు. ఈనెల 11వ తేదీ నేరేడ్‌మెట్ సాయినాథ పురంలో ఉంటున్న తన సోదరి ఇంటికి వచ్చాడు.

అదే రోజు 12.30 గంటల సమయంలో కిరాణా షాపుకు వెళ



తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. దీంతో ఆచూకీ కోసం బంధు, మిత్రులను వాకబు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది.

తన భర్త కనిపించకుండా పోయాడని, అంతేకాకుండా మానసిక రుగ్మతతో బాధపడుతున్నాడని సైదులు భార్య దండెంపల్లి మంజుల నేరేడ్‌మెట్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు, మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT : AT : HYDERABAD
O.S.No. 601 of 2020

Between:-
M/s. Artalegal Consulting, a partnership firm .....Plaintiff
And
M/s.Keerthi Apparels & Others .....Defendants

To
D2) Sri.Kotu Seshu Venkata Krishana, S/o. Not known to the Plaintiff, Aged major, Occ: Business.
D3) Keerthi Kotu, D/o. Sri.Kotu Seshu Venkata Krishana, Aged major, Occ: Business.
Both are the R/o.H.No.11-4-623, Ashiana Apartments, Flat No.201, A.C.Guards, Hyderabad-500057, (or) and also at 40 A, Krishna Residency, Flat No 301, Opp A Type Park, Beside Nandi Plaza Apartments, Vengal Rao Nagar, Hyderabad-500038. .....Defendants No.2 & 3

NOTICE

Please take notice that the above named plaintiff by name M/s. Artalegal Consulting, a partnership firm has filed the above said suit vide O.S.No.601 of 2020 against you and other defendants herein for recovery of amount on the file of the Hon'ble V Junior Civil Judge, City Civil Court, at Hyderabad, and the same is posted on 02-03-2023 at 10-30 A.M, for your appearance either in person or through an advocate and submit your objections if any. If you fail to appear before the above said Hon'ble Court on that day the case will be decided on merits in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/-
M/s.B.Lakshmi Reddy, Advocates,
Sri Krishna Devaraya Nagar, Yellareddy Guda, Hyderabad-73, Ph.No.7981346141
Counsel for the Plaintiff

IN THE COURT OF THE ONBILE JUNIOR CIVIL JUDGE RANGA REDOY DISTRICT AT MAHESHWARAM
I. A NO 75 OF 2021 IN O.S.NO. 32 OF 2021

Between:
Katravath Seetharam .....Petitioner/Plaintiff
AND
Syed Miraj Hussain & others .....Respondents/Defendants

NOTICE

To
Sri K. Ramakrishna Raju s/o Late k Chinna Venkata Raju,Aged about 61 years, Occ: Business,R/o H.No.118/3, S.R. Nagar,Arini Apartments, Hyderabad Presently Resident at SRT-7/A, Vijayanagar Colony, Hyderabad ....Respondent/Defendant No.2

That the above named Petitioner/Plaintiff filed the above suit for Declaration of Title and Declaration to declare the registered sale deeds as Schedule Property against you and others, along with suit the null and void and not binding on the Petitioner/Plaintiff in respect of Petitioner/Plaintiff filed the above I.A for seeking Ad Interim Injunction restraining you from alienating the suit schedule property to third parties pending disposal of main suit and the above I.A. and suit posted on 16-03-2023 for your appearance. Therefore, you are hereby directed to appear before the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District at Maheshwaram on 16-03-2023 at 10:30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per Law in your absence.

(BY ORDER OF THE COURT)
(L. SRINIVAS) Advocate
Maheshwaram,Ranga Reddy Dist Ph.No.9912711501
Counsel for the Petitioner/Plaintiff

PUBLIC NOTICE

The general public hereby informed that VELPULA TRIVENI D/o. VELPULA SRINU, aged about 26 years, Occ: Private Employee, R/o.H.No.5-64, Prakash Nagar, Near Bhaskara Palace, Kukatpally, Hyderabad-500072., has approached the Shriram Finance Ltd., Himayathnagar Branch, Hyderabad., by put her document by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned VELPULA TRIVENI D/O. VELPULA SRINU and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Flat No.3B, (in Fifth Floor), of "BHASKARA RESIDENTIAL PALACE", bearing GHMC House No.5-5-85/A/65 (PTIN No.1140502631), having plinth area of 540 Sft., along with an undivided share of land admeasuring 30 Sq.Yds., out of 2662 Sq.Yds., in Sy.No.52.0, Situated at Prakashain Nagar, Kukatpally Village and Mandal, Under GHMC, Kukatpally Circle, Medchal-Malkajgiri District., and bounded by:
NORTH : Open Terrace, SOUTH : Flat No.:3A., EAST : Open Space, WEST : 5' Corridor

R.VENKATESHWAR RAO Advocate
No. 5-3-29, Near Ramalayam Temple, Kukatpally, Hyderabad -72
9391093566 / 851998575
Email : Venkateshwarraoadv@gmail.com

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRASSAL COMMISSION-II AT HYDERABAD
C.C.No.660 OF 2020

Between :
Yara Sree Rama Murthy, S/o Chandrayya, ... Complainant
AND
Coal Mines Officers Association of India (CMOAI) and 3 others ...Opposite Parties

To
1. M/s Sreepriya Townships, Having its registered office at Plot No. 76, H.No. 8-3-1003, 1st floor, R.P. Enclave, Srinagar colony, Hyderabad-500073 Telangana State.
Represented by its Managing Director
2. Mr. BukkaSrinivasu, S/o Laxmaiah, Aged : Major, Occ: Business C/o Sreepriya Townships, Plot No. 76, 1st floor, R.P. Enclave, # H.No. 8-3-1003 Srinagar colony, Hyderabad.
And also at
H.No. 8-2-1/1/3, Flat No.302, AvkarNivas, Srinagar colony, Hyderabad-500073, Telangana State.

Take notice that the above named Complainant filed the Consumer Complaint against the Opposite Parties for deficiency of services and unfair trade practices, and this Hon'ble Court was pleased to order for steps by way of publication for your appearance before the above Court on 13.03.2023 at 10.30 a.m. either in person or through an authorized Advocate and answer the claim of the Complainant, failing which the matter will be decided as per material available on record.

//BY ORDER OF THE COURT//
Sd/-
K.RAJASHEKAR Advocate
krsadvocates@gmail.com, Mob.No. +91 9949761469

IN THE COURT OF THE HON'BLE II SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD
O.S.NO.235 OF 2019

BETWEEN:-
M/S ICICI Bank Limited
Having its branch office at 5-9-2, JVL Towers, Opp. Assembly, Saifabad, Hyderabad.
Rep., by its Debt Manager & G.P.A Holder. Sri Ramprakash Devaraju, S/o. Sri. Late D. Rajaiah, Aged 40years,Occ: Debt Manager
R/o. Hyderabad. ....Plaintiff
AND
Rawat Ram Beniwal ....Defendant

To,
Rawat Ram Beniwal S/O Khema Ram Aged about:29 years, Occ: Private Employee
R/o:Flat No. 101, Westend Serrena, Near Masjib Banda Main Circle, Masjid Banda, Hyderabad- 500084.
The Plaintiff has filed the above original suit for recovery of money against you and the said matter is posted to **03-03-2023** for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date at 10.30 A.M. either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/-
G.KALYAN CHAKRAVARTHY ADVOCATE
#H.No.6-3-1099/14 & 15, Lake Melody Apartment, Flat No. 301, 3rd Floor, Lane Next to Park Hotel, Raj Bhavan Road, Somajiguda, Hyderabad-82.

మహారాజశ్రీ గౌ॥ ప్రధాన జిల్లా జడ్జి గారి సమక్షము:
O.S 17/2016

Between:
సీతా శ్రీనివాసు (మరణించినందున) వారి వారసులు ..... ప్లెంటీఫ్ (వాదులు)
మరియు
సీతా హరిప్రసాదు మరియు ఇతరులు ..... ప్రతివాదులు

నోటీస్

1. వనం శ్రీశైలం S/o సత్తయ్య Age 40 years ని॥ S.లింగోటం గ్రా॥ చౌటుప్పల్ మండలం యాదాద్రి-భువనగిరి జిల్లా D-5
2. దేవరకొండ గుట్టాచారి S/o ముత్యాలు, వ॥ 42 సం॥లు వృత్తి. వ్యవసాయం ని॥ 17-1-391/G/J/15 S.R Colony, సైదాబాద్, హైద్రాబాదు D-14
3. ఏపూరి భాగ్యమ్మ W/o సత్యనారాయణ Age. 46 సం॥లు వృ॥ గృహిణి H.No. 21-107/8A శారదా నగర్, P&T కాలనీ, దిల్‌సుఖ్‌నగర్, హైద్రాబాదు-D-15
4. శ్రీ మామిడి రామజారెడ్డి S/o చంద్రారెడ్డి వ॥ 34 సం॥లు R/o పెద్దగూడెం గ్రా॥ నివాసం జూలూరు గ్రా॥ పోచంపల్లి మం॥ యాదాద్రి-భువనగిరి జిల్లా. ...D-16
5. శ్రీ వేముల పరమేశ్ S/o అంజయ్య Age. 50 సం॥ R/o ఘణపురం గ్రా॥ ఘట్‌కేసర్ మం॥ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. D-17
6. లొండె పడమాపుణం S/o కాళిదాసు వ॥ 56 సం॥ R/o Plot No: 202, మణికంఠ రెసిడెన్సీ, అల్వాపురి, Road No-2, Hyd. D-18
7. బొడ్డు ప్రసన్న అన్నపూర్ణ W/o B.P విక్రమ్, Age, 32 సం॥లు అలకాపురి విలేజ్, చౌటుప్పల్, యాదాద్రి-భువనగిరి జిల్లా. D-21
8. శ్రీమతి కొలిపాక లక్ష్మి W/o బాలరాజు వ॥ 41 సం॥ R/o గాంధీనగర్, భువనగిరి, యాదాద్రి-భువనగిరి జిల్లా. D-23
9. సీత సబిత W/o భాస్కర్, D/o సీత పాండు Age. 42 years, R/o హనుమాన్ నగర్, చౌటుప్పల్ (Vill & Mandal), యాదాద్రి-భువనగిరి జిల్లా. D-24
10. మంచాల పాండు, S/o స్వామి Age. 34 years, R/o రఘునాథ్‌పల్లి Village, యాదగిరిగుట్ట మండలం, యాదాద్రి-భువనగిరి జిల్లా. D-29

పైన పేర్కొన్న ప్రతివాదులు ది. 15-2-2023 నాడు ఉదయం 10-30 ని॥ మీరు కాని, మీ న్యాయవాది ద్వారా కాని పై సదరు కోర్టుకు హాజరు కాగలరు. లేనిచో కేసు ఏకపక్షం చేయబడును

(కోర్టు వారి అనుమతితో)

ఇట్లు
నాయకం రమేష్ కుమార్
గంధం నాగరాజు
కూరపాటి రామక్రిష్ణ
న్యాయవాదులు
భువనగిరి

గౌరవనీయులైనా సీనియర్ సివిల్ జడ్జి చేవెళ్ళ రంగారెడ్డి జిల్లా
OS.NO.216 OF 2007

మధ్యన
కావాలి వసంత @ పద్మ & ఇతరులు ...వాదులు
మరియు
బి. చంద్రమ్మ మరియు ఇతరులు ... ప్రతివాదులు

శ్రీయుత
1. కే. మధుసూదన్‌రావు తండ్రి కోటయ్య, వయస్సు : 38 సం॥లు, వృత్తి : వ్యాపారం నివాసము ఇంటి నెం.1-29/160 జై జవాన్ కాలనీ, కాప్రా, హైదరాబాద్
2. సి.హెచ్.శ్రీనివాస్ తండ్రి రామకోటి, వయస్సు : 39 సం॥లు, వృత్తి : వ్యాపారం, నివాసము ప్లాట్ నెం.307 సురేక టవేర్స్, అశోక్‌నగర్, ఆర్.సి.పురం, హైదరాబాద్

పైన తెలిపిన వాదులు గౌరవనీయ సీనియర్ సివిల్ జడ్జి చేవెళ్ళ కోర్టులో ప్రతివాదులపైన Suit For Partition And separate Possession దావా సర్వే నెంబర్ 23/A, విస్తీర్ణం ఏకరములు 4-34 గుంటలు, మరియు సర్వే నెంబర్ 21/1, విస్తీర్ణం ఏకరములు 2-12 గుంటలు, దొంతపల్లి గ్రామము, శంకర్‌పల్లి మండలము, రంగారెడ్డి గల భూమిపై దావా వేసి యున్నారు. పై దావాలో ప్రతివాదులుగా మిమ్మన్ని చేర్చినరు. గౌరవనీయ కోర్టు ఆర్డర్ ప్రకారం OS.NO.216 OF 2007 తమరి హాజరుకై దావాను 22-02-2023 నాటికి మార్చియున్నరు. కావున తమరు 22-02-2023 నాడు ఉదయం 10.30 గంటలకు గౌరవనీయ కోర్టు యందు స్వయముగా లేదా న్యాయవాది ద్వారా హాజరు కాగలరు లేనిచో కోర్టువారు ఏకపక్ష నిర్ణయము గైకొందురు.

//కోర్టు ఆదేశానుసారము ఈ ప్రకటన జారీ చేయడమైనది//

శ్రీ పి.సంపూర్ణ ఆనంద్
అడ్వకేట్,
హౌస్ నెం. 4-2-879/10/1
నియర్ గౌతమి జూనియర్ కాలేజీ,
వికారాబాద్ మున్సిపాలిటీ & టౌన్
వికారాబాద్,
Cell No.9440356499

IN THE COURT OF THE HON'BLE II ADDL SENIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT : AT L.B. NAGAR
O.S. NO. 732 OF 2019

BETWEEN:
G. Ananth Reddy, S/o. G. Narayan Reddy, Aged about 39 years, Occ: Private Employee, R/o. H.No.3-12-93/15, Indraprasthana Enclave, L.B. Nagar, Mansoorabad, Ranga Reddy District ... PETITIONER/PLAINTIFF
AND
1. T. Venkata Chary, S/o. T. Raghunanada Chary, Aged about 62 years, Occ: Record Assistant, C/o. City Central Library, Ashok Nagar, Chikkadpally, Hyderabad
2. M. Ram Reddy, S/o. Late M. Veera Reddy, Aged about 67 years, Occ: Agriculture, R/o. Mansanpally Village, Maheshwaram Revenue Mandal, Ranga Reddy District
3. K.K. Naidu, S/o. K.C. Naidu, Aged about 75 years, Occ: Retired Employee, R/o. NIRD, Rajendranagar, Hyderabad
... RESPONDENTS/DEFENDANTS

Please take notice that the Plaintiffs have filed the above suit for cancellation of Sale Deeds and for perpetual injunction in respect of suit schedule property against the defendants. Notice to Defendant No.4 & 5 is already served. That you have been arrayed as Defendant No.1 to 3 respectively in the above suit. Notice in the ordinary course of service could not be served on you in the above suit, as such the Hon'ble Court was pleased to order for substituted service to you (Defendant No.1 to 3) by an order dt.30-12-2022. Therefore, notice is given to you i.e., defendant No.1 to 3 that the above suit is posted to 01/03/2023 for your appearance before the said court at 10.30 a.m., you can appear either by yourself or through an advocate, failing which appropriate orders will be passed against you.

(By Order of the Court)
I. RAMESH B.Com, L.L.M ADVOCATE
CHAMBERS AT: "Sri Sai Nilayam", 9-1-19/48, Vinayak Nagar, Langer House HYDERABAD-500008. Mobile: 9246546715

IN THE COURT OF THE HON'BLE II ADDL SENIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT : AT L.B. NAGAR
I.A. NO. 317/2019 IN O.S. NO. 732 OF 2019

BETWEEN:
G. Ananth Reddy, S/o. G. Narayan Reddy, Aged about 39 years, Occ: Private Employee, R/o. H.No.3-12-93/15, Indraprasthana Enclave, L.B. Nagar, Mansoorabad, Ranga Reddy District ... PETITIONER/PLAINTIFF
AND
1. T. Venkata Chary, S/o. T. Raghunanada Chary, Aged about 62 years, Occ: Record Assistant, C/o. City Central Library, Ashok Nagar, Chikkadpally, Hyderabad
2. M. Ram Reddy, S/o. Late M. Veera Reddy, Aged about 67 years, Occ: Agriculture, R/o. Mansanpally Village, Maheshwaram Revenue Mandal, Ranga Reddy District
3. K.K. Naidu, S/o. K.C. Naidu, Aged about 75 years, Occ: Retired Employee, R/o. NIRD, Rajendranagar, Hyderabad
... RESPONDENTS/DEFENDANTS

Please take notice that the Petitioners/ Plaintiffs have filed suit for Cancellation of Sale Deeds, and for Perpetual Injunction in respect of suit schedule property, the petitioners have also filed IA No. 317/2019 for not to alienate in respect of petition schedule property against the Respondents/ Defendants. Notice to Respondent/Defendants No.4 & 5 is already served. That you have been arrayed as respondent No.1 to 3 respectively in the above I.A. Notice in the ordinary course of service could not be served on you in the above I.A, as such the Hon'ble Court was pleased to order for substituted service to you (Respondents/ Defendants No.1 to 3) by an order dt.30-12-2022. Therefore, notice is given to you i.e., respondent No.1 to 3 that the above I.A is posted to 01/03/2023 for your appearance before the said court at 10.30 a.m., you can appear either by yourself or through an advocate, failing which appropriate orders will be passed against you.

(By Order of the Court)
I. RAMESH B.Com, L.L.M ADVOCATE
CHAMBERS AT: "Sri Sai Nilayam", 9-1-19/48, Vinayak Nagar, Langer House HYDERABAD-500008. Mobile: 9246546715

IN THE COURT OF THE HON'BLE II ADDL SENIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT : AT L.B. NAGAR
I.A. NO. 318/2019 IN O.S. NO. 732 OF 2019

BETWEEN:
G. Ananth Reddy, S/o. G. Narayan Reddy, Aged about 39 years, Occ: Private Employee, R/o. H.No.3-12-93/15, Indraprasthana Enclave, L.B. Nagar, Mansoorabad, Ranga Reddy District ... PETITIONER/PLAINTIFF
AND
1. T. Venkata Chary, S/o. T. Raghunanada Chary, Aged about 62 years, Occ: Record Assistant, C/o. City Central Library, Ashok Nagar, Chikkadpally, Hyderabad
2. M. Ram Reddy, S/o. Late M. Veera Reddy, Aged about 67 years, Occ: Agriculture, R/o. Mansanpally Village, Maheshwaram Revenue Mandal, Ranga Reddy District
3. K.K. Naidu, S/o. K.C. Naidu, Aged about 75 years, Occ: Retired Employee, R/o. NIRD, Rajendranagar, Hyderabad
... RESPONDENTS/DEFENDANTS

Please take notice that the Petitioners/ Plaintiffs have filed suit for Cancellation of Sale Deeds, and for Perpetual Injunction in respect of suit schedule property, the petitioners have also filed IA No. 318/2019 for not to change in respect of petition schedule property against the respondents. Notice to Respondent/Defendant No.4 & 5 is already served. That you have been arrayed as Respondent/Defendant No.1 to 3 respectively in the above I.A. Notice in the ordinary course of service could not be served on you in the above I.A, as such the Hon'ble Court was pleased to order for substituted service to you (Respondents/ Defendants No.1 to 3) by an order dt.30-12-2022. Therefore, notice is given to you i.e., Respondent/Defendant No.1 to 3 that the above I.A. is posted to 01/03/2023 for your appearance before the said court at 10.30 a.m., you can appear either by yourself or through an advocate, failing which appropriate orders will be passed against you.

(By Order of the Court)
I. RAMESH B.Com, L.L.M ADVOCATE
CHAMBERS AT: "Sri Sai Nilayam", 9-1-19/48, Vinayak Nagar, Langer House HYDERABAD-500008. M: 9246546715

వికలాంగుల సంఘం భవన స్థలాన్ని కేటాయించాలి

ఎమ్మెల్యే కేపీ వివేకానందకు ఎన్ పీ ఆర్ డి సభ్యుల వినతి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజుల రామారం సర్కిల్ పరిధి జగద్గిరిగుట్ట డివిజన్ ,మైసమ్మ నగర్‌లో సుమారు 150 కుటుంబాల వరకు దివ్యాంగులు ఉన్నారని తాము పడుతున్న బాధలను చూసి సంఘ భవన స్థలాన్ని కేటాయించాలని (ఎన్‌పిఆర్‌డి) మేడ్చల్ జిల్లా కార్యదర్శి జంగిటి మల్లేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానందకు (ఎన్‌పిఆర్‌డి) సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు .



ఈ కార్యక్రమంలో. వికలాంగుల సంఘం నాయకులు ఆదర్శ్, కె అనంతం ,ఎం రాజు, ఎం శ్రీనివాస్, టి ,అంజు రాణి ,తదితరులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయ 19వ వార్షికోత్సవం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలోని బాలయ్య నగర్ రేణుకా ఎల్లమ్మ ఆలయ 19వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవచింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆలయాల అభివృద్ధిలో ఎల్లవేళలా ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు మహమ్మద్ మక్సుద్ అలీ, ఎత్తరి మారయ్య, వేణు యాదవ్, మధు మోహన్, శశిధర్, రెహ్మాన్, ప్రభుదాస్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా రెడ్డి మరియు తిరుపతి, నాగేష్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి



నవతెలంగాణ - కూకట్‌పల్లి

కూకట్‌పల్లిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా అధ్యక్షులు వి.ఎస్.ఎస్.సి.ఎస్.శర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ క్యాలెండర్ 2023ని ఆవిష్కరించారు. ప్రస్తుతం భాషా పండితుల పదోన్నతుల సమస్య పరిష్కారం కొరకు సహకరించాలని ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డిని కోరగా, ఆయన స్పందిస్తూ 20 ఏళ్లుగా ఈ సమస్య పరిష్కారం కాకుండా కోర్టుల చుట్టూ తిరుగుతూ అపరిష్కృతంగా ఉన్న సమస్య వెంటనే పరిష్కారం అవ్వాలని ఆకాంక్షిస్తూ తమ సహకారం అందిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వి.ఎస్.ఎస్ శర్మ మాట్లాడుతూ ప్రస్తుతం పదోన్నతుల బదిలీల షెడ్యూల్ విడుదల ప్రక్రియ కొనసాగుతుండగా, అందులో భాషా పండితుల పదోన్నతులు కోర్టు కేసు ఉందన్న కారణంగా పక్కకు పెట్టిన సందర్భాన్ని గుర్తుచేస్తూ, పై అధికారులు భాషా పండితులకు కేసు పై ఉన్న స్టేని ఎత్తివేసినట్లయితే ఈ షెడ్యూల్లో భాషా పండితుల పదోన్నతులు చేసే అవకాశం ఉందని రాష్ట్ర సంచాలకులు శ్రీదేవసేన తెలియజేశారని, అదేవిధంగా స్టే వేకెట్ చేయుటకు ప్రభుత్వ పక్షాన మరియు సంఘ తరపున పిటిషన్ వేయటం జరిగిందనిచ, మరోపక్క గత నెలలో వేణుగోపాల్ భాషా పండితుల పదోన్నతులపై ఉన్న కేసులను ఒకే బెంచిపైకి తీసుకురావాలని, తద్వారా త్వరగా వాదనలు జరిపి త్వరగా తీర్పు రావడానిక సులభంగా ఉంటుందని ఆదేశించిన నేపథ్యంలో, రకరకాల బెంచీలపై ఉన్న కేసులను ఒకే బెంచ్ పైకి తెచ్చే సంఘం పనిచేస్తుందని తెలియజేశారు.

ఈ ప్రక్రియకి వారం రోజులు సమయం పట్టవచ్చు అని అడ్వకేట్ తెలియజేశారని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గత 2017 ప్రపంచ తెలుగు మహాసభలలో భాషా పండితులకు అనేకమైన సమస్యలు ఉన్నాయని, వాటిని పూర్తి చేస్తామని సభాముఖంగా హామీ ఇచ్చారని గుర్తుచేశారు. సీఎం హామీ మేరకు త్వరితగతిన భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి బి.స్వప్న, సీనియర్ భాషా పండితులు చంద్రశేఖర్, జిల్లా సహాధ్యక్షులు కృష్ణ గౌడ్, జిల్లా సలహాదారులు మాణిక్యం, జిల్లా కార్యదర్శులు సాయి గీతిక, పాఠశాల ఉపాధ్యాయులు నజీముద్దీన్ మల్లారెడ్డి సురేష్, పి.నర్సింహులు, గాయత్రి, మంజుల, రాణి, గీతాభవాని, డార్కస్ మేడం, శాంతి స్వరూపిణి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



నవతెలంగాణ-సిటీబ్యూరో

ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గివుం డాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ జీ.శంకర్‌రాజు తెలిపారు. మంగళవారం సికింద్రాబాద్ సిక్‌విలేజ్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా నారాయణగూడ విట్టలవాడిలోని ఫిట్ జీ వరల్డ్ స్కూల్‌లో సైతం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విద్యార్థులకు సూచించారు. నిబంధనలు పాటించకపోవడంతో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై వివరించారు. విద్యార్థులు అడిగిని ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ఈ సమావేశంలో ఎస్ఐ జ్యోతి, హెడ్‌కానిస్టేబుళ్లు వీరమణి, పద్మావతి, అబ్దుల్ మజీద్ ఖాన్, చిరంజీవి ఫిట్ జీ వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ జీ.రాంగోపాల్, వైస్‌ప్రిన్సిపాల్ నూర్జహాన్, పీ.మాధూరితో పాటు 200మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వీర మరణం పొందిన సైనికులకు నివాళులు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

పుల్వామా దాడిలో వీర మరణం పొందిన భారత సైనికులకు, తెలంగాణ చిన్నమ్మ సుష్మా స్వరాజ్ జయంతి సందర్భంగా, మోతి నగర్, ఈ సేవ వద్ద పూల మాల వేసి నివాళులు అర్పించిన మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్ కోడిచెర్ల, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కాపు కాసి మనల్ని రక్షించే భారత సైనికులనీ, ఫిబ్రవరి 14న పుల్వామా దాడిలో ఉగ్ర మూకలు చేసిన దొంగ దాడిలో 40 మంది మన సైనికుల విరమరణం మరువలేనిదని, వారి త్యాగాన్ని దేశ ప్రజలంతా నేడు స్మరించుకోవాలన్నారు.దేశ మాజీ కేంద్ర మంత్రి వర్యులు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్లమెంట్ లో గొంతెత్తిన బీజేపీ నాయకురాలు, తెలంగాణ చిన్నమ్మ గా పిలిచే సుష్మా స్వరాజ్ జయంతి నీ, గాని వర్ధంతి నీ గాని రాష్ట్ర ముఖ్యమంత్రి పూల మాల వేసి నివాళులు అర్పించిన దాకలాలు లేవన్నారు, నాడు పార్లమెంట్‌లో ముక్కు పచ్చలారని 1200 మంది విద్యార్థులు ఆత్మ బలిధానం చేసుకున్నారని తెలంగాణ ప్రజలకు సొంత రాష్ట్ర ఇవ్వాలని, నాటి యూ పీ ఏ ప్రభుత్వాన్ని నిలదీసిన సుష్మ స్వరాజ్ రాష్ట్ర



నిర్మాణం లో కీలక పాత్ర పోశించారని ఆమెకు తగిన గౌరవం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ ఉపాధ్యక్షులు రమేష్ నాయర్ , శోభా రాజన్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్ర స్వామి , భాస్కర్ , ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలాకి కిషోర్ , సతీష్ చారి, మల్లేష్ యాదవ్ , శ్రీకాంత్ , యోగేష్ , అనిల్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి

నవతెలంగాణ-శామీర్‌పేట

మూడు చింతలపల్లి మండలం, కేశవాపూర్ గ్రామ సర్పంచ్ బుడిగే ఇస్తారి మంగళవారం మంత్రి మల్లారెడ్డి ని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి గ్రామములోని వైకుంఠ దామం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి 10 లక్షల రూపాయలు అలాగే అంతర్గత సిసి రోడ్ల నిర్మాణమునకు పది లక్షల రూపాయలు మొత్తం 20 లక్షల రూపాయల నిధులు పంచాయతీరాజ్ ఫండ్ మంజూరు చేశారు. గ్రామం అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రికి గ్రామ ప్రజల తరపున గ్రామ సర్పంచ్ బుడిగే ఇస్తారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



బిలాపురం రామ్ రెడ్డి, తిమ్మాపురం ఉపేందర్ గౌడ్, గతదితరులు పాల్గొన్నారు.

ప్రమాద భరితంగా మ్యాన్‌హోల్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అధికారుల నిర్లక్ష్యం ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లోపం రంగారెడ్డి నగర్ డివిజన్ గిరి నగర్ ప్రజల పాలిట శాపంగా మారింది. గత 15 రోజులుగా ప్రదగిరి నగర్ ప్రధాన రహదారిపై మ్యాన్ హెూల్ పూర్తిగా కుంచిన్చుకుపోయి ప్రమాదాలకు నెలవుగా మారింది. రాత్రి వేళల్లో వాహనదారులు పాదాచారులు ఇప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు .అధికారుల ,ప్రజా ప్రతినిధుల దృష్టికి వెళ్లినప్పటికీ కూడా సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు వృద్ధులు పడుతున్న బాధలు వర్ణనతీతమనీ తక్షణమే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మ్యాన్ హెూల్ పైకప్పు వేయించాలని కోరుతున్నారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని స్థానికులు హెచ్చరించారు.

జగద్గిరిగుట్ట4



ఇరుముడితో శ్రీశైలంకు బయలుదేరిన శివ స్వాములు

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం నల్లగుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవస్థానం (చిన్న శ్రీశైలం) వద్ద ఆలయ చైర్మన్ మరియు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్ ఆధ్వర్యంలో శివ స్వాములు 41 రోజులు దీక్ష పూర్తి చేసుకుని శ్రీశైలం దర్శనానికి బయలుదేరుతున్న సందర్భంగా శివ స్వాములకు మరియు భక్తులకు జిహెచ్ఎంసి డివిజన్



బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్ , విజయ రెడ్డి, పోలే శ్రీకాంత్, దుండిగల్ మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు రెహమాన్, సాయి ప్రతాప్, రాజారావు, యాదిలాల్, కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

కాటేపల్లి జనార్దన్ రెడ్డికి టీఎస్‌టీయూ మద్దతు



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ స్టేట్ టీచర్స్ యూనియన్(టీఎస్‌టీయూ) రాష్ట్ర సంఘం మహబూబ్ నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పీఆర్‌టీయూ తెలంగాణ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ కాటేపల్లి జనార్దన్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆదివారం ప్రకటించారు. ఈ మేరకు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శి రాజరెడ్డి, హైదరాబాద్ హెడ్ క్వార్టర్ సెక్రెటరీ సయ్యద్ రహమతుల్లాలు ఒక ప్రకటనలో తెలియజేశారు. కాటేపల్లి జనార్దన్ రెడ్డి ఉపాధ్యాయ నాయకునిగా, రెండు పర్యాయాలు ఎమ్మెల్సీగా పనిచేసి ఉపాధ్యాయుల సమస్యలు ఎన్నో పరిష్కరించాడన్నారు. కాటేపల్లి చాలా నిరాడంబరుడని, ఎవరు ఎటువంటి సమస్య చెప్పినా సంఘాలకు అతీతంగా సమస్యను తీరుస్తారని చెప్పారు. చాలా మంచి వ్యక్తిత్వం ఉన్న జనార్ధన్ రెడ్డికి ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఎంతో అనుభవం ఉందని, ఇప్పుడు వెలుబడిన అన్ని జీవోల వెనక కాటేపల్లి జనార్ధన్ రెడ్డి పాత్ర గణనీయంగా ఉందని వారు తెలియజేశారు. కార్యక్రమంలోకాటేపల్లి జనార్ధన్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజి రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



- మెడిటెక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించినప్పుడే ఆస్పత్రులు మనుగడ సాధిస్తాయని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి బీరప్ప నగర్ ప్రధాన రహదారి ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన "మెడిటెక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్"న ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఆస్పత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి ఏర్పాటు చేయడం శుభసూచకమని తెలిపారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆస్పత్రి నిర్వాహకులకు సూచించారు . తన వంతు సహకారాలు అందజేస్తారని తెలిపారు .మెడిటెక్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఎండి. డాక్టర్ గోపికృష్ణ మాట్లాడుతూ జగద్గిరిగుట్ట ప్రాంతంలో సాధారణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ఈ ప్రాంతంలో సుమారు 40 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అత్యవసర చికిత్స కోసం దూరప్రాంతాలకు వెళుతున్నారని తెలుసుకొని సేవా దృక్పథంతో ఈ ఆస్పత్రి ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. కడుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ శాసనసభ్యులు కుడుదుల నగేష్, కార్పొరేటర్లు కొలుకుల జగన్ ,రావుల శేషగిరి, జూపల్లి సత్యనారాయణ ,మంత్రి సత్యనారాయణ మాజీ కార్పొరేటర్లు గుడిమెట్ల సురేష్ రెడ్డి, మాధవరం రంగారావు, ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్. యోగేష్, డాక్టర్ ఎన్ .అర్చన, తోపాటు ఆసుపత్రి సలహాదారులు నవ్వ ప్రభాకర్ రావు, మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి శ్రీనివాస్, ఆవుచెర్ల లక్ష్మీనారాయణ. స్థానిక నాయకులు గుజ్జుల పాపిరెడ్డి సయ్యద్ రషీద్, వేణు యాదవ్,.ప్రజా ప్రతినిధులు, డివిజన్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బ్యూటీ పార్లర్ ముసుగులో అసాంఘిక కార్యకలాపాలు

నవతెలంగాణ - కూకట్‌పల్లి

కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలో స్పా సెంటర్ కేంద్రం ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్న లావిష్ స్పా కేంద్రం గుట్టు రట్టయింది. కూకట్‌పల్లి సీఐ నర్సింగ్‌రావు తెలిపిన వివరాల ప్రకారం, యాంటీ హుమన్ ట్రాఫికింగ్ సైబరాబాద్ మరియు కూకట్‌పల్లి పోలీసులకు వచ్చిన పక్కా సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం 6గంటల సమయంలో భాగ్యనగర్ కాలనీలోని సాయికృష్ణ అపార్ట్‌మెంట్‌లోని, రెండవ అంతస్తు ఫ్లాట్ నంబర్ 201లో లావిశ్ బ్యూటీపార్లర్ మరియు వెల్‌నెస్ పేరిట నిర్వహించబడుతున్న స్పా కేంద్రంలో వ్యభిచారం జరుగుతున్నట్లుగా వచ్చిన పక్కా సమాచారం మేరకు స్పా కేంద్రంలో దాడి చేసి తనిఖీలు నిర్వహించగా, గాజులరామారంలో నివాసం ఉండే స్పా కేంద్రం యజమాని వెంకట నరసింహరాజును, అలాగే స్పా కేంద్రంలో థెరపిస్టులుగా పనిచేస్తున్న ముగ్గురు యువతులను, మరియు కస్టమర్‌గా వెళ్లిన నారాయణ విశ్వనాథ్‌లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని, స్పా సెంటర్‌లో 5 స్మార్ట్ ఫోన్స్, మూడు కండోమ్స్, రూపాయలు 11 వందలు, రూమ్ తాళాలు, పేటీఎం స్కానర్, డీవీఆర్, ఒక ద్విచక్రవాహనం స్వాధీనపరుచుకున్నట్లుగా కూకట్‌పల్లి సిఐ తెలిపారు.

అటవీ అధికారుల రాష్ట్ర స్థాయి క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-దుండిగల్

కుతుబుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో అటవీ అధికారుల రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాలు మంగళవారం దూలపల్లిలోని తెలంగాణ రాష్ట్ర అటవీ అకాడమీలో ప్రారంభమయ్యాయి. నేటి నుండి రెండు రోజులపాటు జరిగే క్రీడలలో చార్మినార్, భద్రాద్రి, రాజన్న, యాదాద్రి, జోగులాంబ, బాసర, కాళేశ్వరం అటవీ సర్కిల్లకు చెందిన వివిధ జిల్లాల నుండి వచ్చిన అటవీ అధికారులు పాల్గొన్నారు.



అటవీ క్రీడల ప్రారంభోత్సవానికి అటవీ దళాల అధిపతి అటవీ ప్రధాన ముఖ్య సంరక్షణాధికారి రాకేశ్ మోహన్ డోబ్రియాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని, నిత్యం చేసే పనుల నుండి అటవీ ఉద్యోగులకు క్రీడలు వెసులుబాటుని స్తాయని, ప్రతీ ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పాల్గొని ఈ క్రీడలను మంచి జ్ఞాపకంగా గుర్తుండిపోయేలా చేయాలని అన్నారు. ప్రతీ రెండు సంవత్సరములకు ఒకసారి నిర్వహించే ఈ క్రీడలను వివిధ పరుగు పందేలు, లాంగ్ జంప్, వెయిట్ లిఫ్టింగ్, డిస్కస్ త్రో, క్యారమ్స్, చెస్, రైఫిల్ షఉటింగ్, బ్యాడ్మింటన్, కబడ్డీ, క్రికెట్ మొదలగు అంశాలలో పురుషులు, మహిళల విభాగాలలో నిర్వహిస నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ అకాడమీ సంచాలకులు ఎల్యుసింగ్ మేరు, అటవీ శాఖ ఉన్నతాధికారులు, ఎం సి పర్గెయిన్, జి చంద్రశేఖర రెడ్డి, సునీత భగవత్, సోనీ బాలా దేవి, వినోద్ కుమార్, రామలింగం, రమేశ్, సైదులు, భీమా నాయక్, శివాని డోగ్రా, వివిధ జిల్లాల అటవీ అధికారులు, డివిజనల్ అధికారులు, అకాడమీ అధికారులు, రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు చేయండి

నవతెలంగాణ - కూకట్‌పల్లి

కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని కూకట్‌పల్లి డివిజన్ హైటెన్షన్ లైన్ రోడ్ సాయిబాబానగర్ నుండి పాపారాయుడు నగర్, వడ్డెపల్లి ఎన్‌క్లేవ్ వరకు రోడ్డు పూర్తిగా గుంతలమయమై, గతుకుల రోడ్డులో ప్రయాణిస్తూ వాహనదారులు గతి తప్పి ప్రమాదాల బారిన పడుతూ, గాయాల పాలై ఆస్పత్రుల్లో డబ్బు ఖర్చు చేసుకుంటున్నారు. కూకట్‌పల్లి నుండి జగద్గిరిగుట్టవైపు నిత్యం వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతూ ఉండే ఈ సీసీ రోడ్డు వేసి ఎక్కువ కాలం కూడా కాలేదు. జీహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల అవినీతి వెరసి నాసిరకం రోడ్డు నిర్మాణం చేయడం వల్ల ఒక్క వర్షాకాలంలో పూర్తిగా గతుకులమయం కావడం వాహనదారులకు శాపంగా పరిణమించింది. గతంలో నూ ఈ సమస్యపై పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ, అధికారుల్లోను ఎలాంటి స్పందన లేకపోవడం, అలాగే ఈ రహదారిలో నిత్యం ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రయాణిస్తున్నప్పటికి రోడ్డు దుస్థితి చూసీ చూడనట్టుగా వ్యవహరించడం, మరమ్మతులకు నోచుకోలేకపోవడం వలన స్థానిక ప్రజలు అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా స్థానిక ప్రజాప్రజా ప్రతినిధులు, సంబంధిత జీహెచ్ఎంసి అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.



16న మహిళా చెస్ టోర్నమెంట్

- యువజన క్రీడా హైదరాబాద్ జిల్లా అధికారి సుధాకర్ రావు

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా యువజన, క్రీడా హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన ఎల్బీస్టేడియంలోని(యోగ హాల్)లో జిల్లా స్థాయి మహిళా చెస్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్టు జిల్లా అధికారి ఎస్.సుధాకర్ రావు తెలిపారు. కావున ఆసక్తిగల జిల్లాకు చెందిన మహిళలు తమ పేరు, పుట్టిన తేదీ, ఫీడ్ ఐడీ(కలిగి ఉంటే) బుధవారం(15వ తేదీన) సాయంత్రం 5గంటలలోపు తదితర వివరాలతో 9866317310(డీవైఎస్‌సీ), 7337399299 కే ఏస్ ప్రసాద్‌లకు వాట్సాప్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లాకు చెందిన మహిళలు పెద్దఎత్తున పాల్గొని మహిళా చెస్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని సుధాకర్ రావు కోరారు.

మహేశ్వరంలో ఫిబ్రవరి 15 నుంచి హాత్ సే హాత్ జోడో యాత్ర

నవతెలంగాణ -ఎల్బీనగర్

ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్ర మహేశ్వరం నియోజకవర్గంలో ఈ నెల 15 నుంచి మొదటి మూడు రోజుల రామకష్ణాపురం డివిజన్ లో ఉంటుందని పార్టీ డివిజన్ అధ్యక్షులు పున్న గణేష్ నేత తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఫిబ్రవరి 15 ఉదయం 7:30 గంటలకు అల్మాపురి కాలనీ చౌరస్తా నుంచి రామకృష్ణాపురం చౌరస్తా వరకు పాదయాత్ర ఉంటుందన్నారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి పాల్గొని పాదయాత్ర విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర యువజన నాయకులు చిలక ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర ఎస్‌సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావ్, రాష్ట్ర యూత్ నాయకులు ఎన్ఎస్‌యూఐ శివ, డీబీఆర్ యువ సేన అధ్యక్షులు శేఖర్ ముదిరాజ్, పగడాల శ్రీశైలం, కళ్యాణ్, జహంగీర్, మణికంఠ, కృష్ణ, అంజి, నగేష్, బాలు, మల్లేష్, కాళిదాసు, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆకర్షణీయమైన ముఖద్వారం.. లోన లోటారం

- పెద్ద అంబర్‌పేట మున్సిపల్‌లో భూ గర్భ డ్రయినేజీ, సీసీ రోడ్లు లేక ప్రజల అవస్థలు
- సాయంత్రమైతే దోమలతో కుస్తీ





నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

పేరుగొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఉంది పెద్ద అంబర్ పేట మున్సిపల్ పరిస్థి తి. సరియగు డ్రయి నేజీ, సీసీ రోడ్లు లేక కాలనీ గ్రామాలను తలపిస్తున్నది. జాతీయ రహదారి 65ని అంటి పెట్టుకున్న కాలనీలు అభివృద్ధికి నోచుకోక సమస్యలతో భీతిల్లుతు న్నాయి.

రంగారెడ్డి జిల్లాలోని పెద్ద అంబర్ పేట మున్సిపాల్టీ లక్ష్మారెడ్డి పాలెం భవన నిర్మాణ రంగంలో అభివృద్ధి దిశగా అంచెలంచెలుగా ముందుకు వెళ్తుంది. కానీ అదే స్థాయిలో మౌలిక వసతులు లేక సమస్యలతో సతమతమవుతున్నది. పెద్ద అంబర్ పేట పురపాలక సంఘం ఆవిర్భవించి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్నా కనీసం డ్రయినేజీ, సీసీ రోడ్లు లేవు. పాలకుల నిర్లక్ష్యమే ఇందుకు కారణం అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత మున్సిపల్ పాలక వర్గంలో వైస్ చైర్మెన్ గా బాధ్యతలు చేపట్టిన సిద్దంకి కృష్ణారెడ్డి, ప్రస్తుతం వార్డు కౌన్సిలర్‌గా కొనసాగుతున్నప్పటికీ అభివృద్ధి మాత్రం నల్లేరు మీదా నడక అన్న చందంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

మున్సిపాల్టీలో కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నా అభివృద్ధి అంతంత మాత్రమేనంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పెద్ద అంబర్ పేట మున్సిపల్ 23 వార్డులో గజం విలువ బహిరంగ మార్కెట్ ప్రకారం 30 నుంచి 40 వేల రూపాయలు ఉన్నట్టు తెలుస్తోంది. ఖరీదైన భవనాలు కాలనీకి కలిసి వచ్చిన అవకాశం ఉన్నప్పటికి , పాలకుల పుణ్యమా అని అభివృద్ధి నోచుకోలేదు. కనీస మౌలిక వసతులైనా డ్రయినేజీ, సీసీ రోడ్లు లేకపోవడంతో కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంటి పన్నుల మీద ఉన్న మోజు అభివృద్ధిపై లేదంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల సమస్యలు పట్టవా



చిన్నపాటి వర్షానికి రోడ్లన్నీ బురద మయమవుతున్నాయి. ఎంతో ఆశతో పైసా, పైసా కూడబెటట్టి కట్టుకున్న ఇండ్లకు కనీస వసతులు లేకపోవడం దారుణం. ఓట్ల ముందు ఇచ్చే హామీలు ఇంతా అంత కాదు. అది చేస్తాం, ఇది చేస్తామంటూ ప్రగల్బాలు పలికి గద్దెనెక్కి నంక ముఖం చాటేయడం ఆందోళనకరమైన విష యం. లక్ష్మారెడ్డి పాలెంలోని రోడ్లు ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోకపోవడంతో ఇది మున్సిపాలిటీ నా, లేక గ్రామ పంచాయతీ నా అనే అనుమానం వ్యక్తం అవుతోంది. ఇకనైనా అభివృద్ధి కృషి చేయాలి, లేదంటే ఓటు అడిగే హక్కు వారికి లేదు.

- వెంకటేష్ స్థానికులు

డ్రయినేజీ లేకపోవడం సిగ్గు చేటు



జాతీయ రహదారి పక్కనే ఖరీదైన భవనాలు, రోజురోజుకు పెరిగిపో తున్న నిర్మాణ రంగంతో కాలని క్రమంగా శరవేగంగా అభివృద్ధి చెందు తుంది కానీ అందుకు అనుగుణంగా పాలకులు సరియగు మౌలిక వసతులు కల్పించక ప్రజలు అవస్థ లకు గురవుతున్నారు. కనీసం డ్రయినేజీ, సీసీ రోడ్లు లేని దుస్థితి నెలకొంది. ఎప్పటికప్పుడు ఇంటి పన్నులు చెల్లిస్తున్నారు. కానీ స్థానిక కౌన్సిలర్ కృష్ణా రెడ్డి నిర్లక్ష్యం కారణంగా కనీసం మౌలిక సదుపాయాలు లేవు. కోట్లాది రూపాయల నిధులు మంజూరు అయినట్టు ప్రజా ప్రతినిధులు చెబుతున్నా అభివృద్ధికి నోచుకోక పోవడం ఏమిటి. సాయంత్రం అయిందంటే దోమలు ఇండ్లలోకి వచ్చి కుడుతున్నాయి. దాంతో చిన్న, పెద్ద అని తేడా లేకుండా రోగాలు వెంటాడుతున్నాయి. దోమలను నుంచి రక్షించాలని పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోక పోవడం విడ్డురంగా ఉంది ఇంటి పన్నుల కోసం ఇచ్చిన ప్రాముఖ్యత ప్రజా సమస్యలు పరిష్కరించడానికి అధికారులు ఇవ్వడం లేదు.ఇప్పటికైనా సమస్యలు గుర్తించి పరిష్కార దిశగా అడుగులు వేయాలి. లేదంటే సరియైన సమయంలో కాలని వాసులు నిర్ణయం తీసుకోక తప్పదు.

-అరుణ్ కుమార్ రెడ్డి, స్థానికులు

అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలి



- రామంతపూర్, ఉప్పల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి
- ఉప్పల్ ఆర్టీవోకు వినతి

నవతెలంగాణ-ఉప్పల్

అధికారుల నియంత్రణ నిఘా వైఫల్యంతో హైదరాబాద్ నగరానికి కాళేశ్వరం, ఏటూరునాగారం, జాజిరెడ్డిగూడెం, వంగమర్తి కరీంనగర్ పెద్దపెల్లి జిల్లాల నుంచి యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నదని, అధికారులు ప్రత్యేక దష్టి పెట్టి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని రామంతపూర్ ఉప్పల్ లారీ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, నాయకులు ముసాఫర్, బండ అంజయ్య, బాలరాజ్ కోరారు. మంగళవారం ఉప్పల్ ఆర్టీవో పుల్లెంల రవీంద్ర కుమార్ గౌడ్‌కు వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తూ కొంతమంది ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని తెలిపారు. అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని డిమాండ్ చేశారు. అక్రమ ఓవర్ లోడు, అక్రమ జీరో ఇసుకను తరలిస్తున్న వాహనాలను యూనియన్ నాయకులు పట్టుకొని అధికారులు అప్పగిస్తామని తెలిపారు. సంబంధిత వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సానుకూలంగా స్పందించిన ఉప్పల్ ఆర్టీవో సంబంధిత అక్రమ ఇసుక రవాణా పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాయకులు చీర కష్ణ, మోటే శంకరయ్య, కే బాలరాజు ,కాల్లే శంకర్ మోటి శ్రీశైలం, బాలం శీను, మహమ్మద్ ముజఫర్ హుస్సేన్, గడ్డంపల్లి రాజేష్ రెడ్డి, కవిడ శ్రీశైలం స్వామి యాదవ్, సి హెచ్ వై గిరి పుల్ల నాయక్, నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్ నిర్మాణాన్ని సరైన మార్గంలో నిర్మించాలి

నవతెలంగాణ ఘట్కేసర్

ఘట్కేసర్ మండలంలోని చౌదరిగూడ గ్రామపంచా యతీ కాకతీయ నగర్ కాలనీ సర్వేనెంబర్ 762లో కొంత మంది నిర్మాణదారులు హెచ్ఎండీఏ నియమ నిబంధన లను తుంగలో తొక్కి అపార్ట్‌మెంట్‌ను నిర్మిస్తు న్నారని కావున నిర్మాణాన్ని సరైన మార్గంలో నిర్మించాలని కాలనీ వాసులు కోరారు. మంగళవారం వారు మాట్లా డుతూ.. ఈ ఏసీఈ అపార్ట్‌మెంట్ నిర్మాణం వల్ల కాలనీ లోనే దాదాపు 20 ఇండ్ల వరకు నష్టం జరుగుతుందన్నారు. అపార్ట్‌మెంట్‌ను తమ ఇండ్లకు ఆనుకొని నిర్మిస్తున్నారని దీనివల్ల తమకు గాలి కూడా అందకుండా సమస్య ఏర్పడుతుందని తెలిపారు. అంతేకాకుండా అండర్ గ్రౌండ్‌లో నిర్మించాల్సిన సెప్టిక్ ట్యాంక్, వాటర్ ట్యాంక్‌ను తమ ఇండ్లకు ఆనుకొని నిర్మిస్తున్నారని చెప్పారు. వెంటనే ఆ నిర్మాణాన్ని నిలిపి నాలుగు మీటర్ల దూరంలో సెట్ బాక్ అయ్యి నిర్మించాలని కాలనీవాసులు కోరారు. ఈ సమస్యపై గ్రామపంచాయతీ కార్యాలయంలోని డీపీఓకు, కలెక్టర్‌కు హెచ్ఎండీఏ అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు సమస్యను పరిష్కరించలేదన్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించి తమ ఇండ్లకు రక్షణ కల్పించాలని కోరారు.



దీనిపై చౌదరిగుడా కార్యదర్శి గౌతమి మాట్లాడుతూ.. ఈ సమస్యను ఎంపీఓ పరిశీలన జరిపారని, డీపీఓకు నివేదికను పంపించారని తెలిపారు. అయితే అపార్ట్‌మెంట్ నిర్మిస్తున్న యజమానులు కోర్టును ఆశ్రయించారని కోర్టు తీర్పు మేరకు సమస్యను పరిష్కరించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పీహెచ్ఎంఈయూ, ఐఎన్‌టీయూసీ డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా ఆరోగ్య వైద్య ఉద్యోగుల సంఘం-3194 (పీహెచ్ఎంఈయూ), ఇండి యన్ నేషనల్ ట్రేడ్ యూనియన్-7852(ఐఎన్‌టీయూసీ) అనుబంధ సంఘం డైరీని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సౌందర్యలత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ బోగ ప్రకాశ్, ప్రమీల, గొం గడయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎండీ సిగ్బతుల్లా, పబ్లిక్ హెల్త్ నర్సు కరుణదేవీ, సీనియర్ అసిస్టెంట్ శివప్రసాద్, ఫార్మసిస్ట్ నగేష్, శ్రీధర్ రెడ్డి, ఏఎన్ఎంలు మంగ, సువర్ణ, విక్టోరియా, వనమాల, లక్ష్మి ఇందిరా, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రౌండ్‌కు ఉద్యమకారుడు యాదయ్య పేరు పెట్టాలి

- బీఆర్ఎస్ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆత్మ బలిదానం చేసిన మహేశ్వరం మండలం నాగారం గ్రామానికి చెందిన దివంగత సిరిపురం యాదయ్య జ్ఞాపకార్థం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్లే గ్రౌండ్ కు వారి పేరును నామకరణం చేయాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి.పి.సబితా ఇంద్రా రెడ్డి ఆదేశాలతో బీఆర్ఎస్ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు సుర్ణకంటి అర్జున్, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, సుక్కా శివకుమార్, లిక్కి కృష్ణారెడ్డి, జలిగే శ్రీనివాస్ యాదవ్, బీసీ సెల్ అధ్యక్షులు జంగయ్యలు మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్, కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డిలకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామిడి రామిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మహేశ్వరం మండలానికి నాగారం గ్రామానికి నికి చెందిన సిరిపురం యాదయ్య ఆత్మ బలిదానం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే ఎందరో ఆత్మ బలిదానాల వల్ల ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని గుర్తు చేశారు. ప్రస్తుతం అభివృద్ధి పదంలో దూసుకుపోతున్నా మని.. సిరిపురం యాదయ్య ఆత్మ బలిదానంకు గుర్తుగా ఈ ప్లే గ్రౌండ్ కు వారి పేరును నామకరణం చేయాలని వినతి పత్రం ఇచ్చి అభ్యర్థించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థనకు మేయర్ డిప్యూటీ మేయర్, కమిషనర్ సానుకూలంగా స్పందించారన్నారు.



భవిష్యత్తు మీద విద్యార్థులు లక్ష్యాలు ఏర్పరచుకోవాలి

- జోనల్ ఇన్‌చార్జి అంకమ్మరావు

నవతెలంగాణ-సరూర్‌నగర్

పదో తరగతి నుంచే విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని భాష్యం పాఠశాల జోనల్ ఇన్‌చార్జి అంకమ్మరావు అన్నారు. పాఠశాల పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు కిన్నెర గ్రాండ్ ఫంక్షన్ హాల్లో నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అంకమ్మరావు మాట్లాడుతూ చదువు మీద శ్రద్ధ పెట్టాలని, పరీక్షలు అంటే భయపడకుండా ఖచ్చితమైన సమయపాలన పాటిస్తూ ప్రిపరేషన్ కావాలన్నారు. సమయాన్ని ఏ విధంగా వినియోగించుకోవాలో సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ పల్లవి మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంసిద్ధం కావాలని, మంచి ఫలితాలు సాధించి అత్యున్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో చాన్స్ ప్రిన్సిపాల్ భానుమతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దేశ సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటిన నాయకులు స్వామి వివేకానంద

నవతెలంగాణ-బడంగ్‌పేట

భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన గొప్ప నాయకులు స్వామి వివేకానంద అని కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి అన్నారు. నాదర్‌గుల్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నాదర్ గుల్‌లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామి వివేకనంద జన్మదిన వేడుకలు విద్యార్థుల మధ్య నిర్వహించుకోవడం ఎంతో ఆనందదాయకమని, భారతదేశ ఔన్నత్యాన్ని సంప్రదాయాల్ని ప్రతిష్ఠతలను ప్రపంచం మొత్తానికి తెలియజేసిన మహా మేధావి స్వామి వివేకానందుడన్నారు. ప్రతీ ఒక్కరికి పాఠశాల దశ ఎంతో అమూల్యమైనదని సమయాన్ని వథా చేసుకోకుండా తాము ఎంచుకున్న మార్గంలో నిరంతరం కషి పట్టుదలతో ముందుకు సాగాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 25 వేల రూపాయల క్రీడా సామాగ్రి అందించినట్టు తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయి మ్యాథ్స్ కాంపిటీషన్లో మొదటి బహుమతి సాధించిన విద్యార్థి శ్రీ హర్ష కు ప్రోత్సాహకంగా రూ. 5000 బహుకరించి, అనంతరం మ్యాథ్స్ ఉపాధ్యాయుడు వెంకట్ రెడ్డిని ప్రత్యేకంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, మాజీ వార్డు మెంబర్ పాలుబాయి లక్ష్మణ్, బుర్ర దశరథ గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాపరెడ్డి, మన్నెం రాజశేఖర్ రెడ్డి, బుర్ర నికిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ప్రభుత్వ కళాశాల వార్షికోత్సవం

నవతెలంగాణ-సంతోష్ నగర్

మలక్‌పేట ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల 50వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రణాళికాబద్ధంగా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకుని సమాజానికి ఆదర్శంగా నిలువాలని కోరారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కార్పొరేటర్ బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థినులు చేసిన నత్యాలు అలరించాయి. కార్పొరేటర్‌ను కళాశాల సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

మతతత్వాన్ని ఎదుర్కోవడం కళాకారుల కర్తవ్యం



- ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కే శాంతారావు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మతతత్వాన్ని ఎదుర్కోవడం కళాకారుల కర్తవ్యమని ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కే శాంతారావు అన్నారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సమావేశాలు హైదరాబాద్ సిటీ ఆఫీస్‌లో జరుగుతున్నాయి. ఈ సమావేశానికి జిల్లాల నుంచి కళాకారులు, రాష్ట్ర సభ్యులు హాజరయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కే శాంతారావు మాట్లా డుతూ దేశంలో మతత్వము పెరిగిపోతున్నదని, ప్రజలపైన దాడి చేస్తున్నదని తెలిపారు. ఆర్ఎస్ఎస్ మతతత్వం విచ్చలవిడిగా పెరిగిపోతున్నదన్నారు. దాన్ని నివారించడం కోసం ప్రజా కళాకారులుగా మనందరం మతతత్వానికి వ్యతిరేకంగా కళారూపాలు, పాటల ద్వారా ప్రజలను చైత న్యం చేయాలని కళాకారులకు పిలుపునిచ్చారు. దేశంలో డ్రగ్స్ విపరీతంగా పెరిగి యువత భవిష్యత్‌ను నాశనం చేస్తున్నాయని తెలిపారు. దీనిపైన కళారూపాలు రావాల న్నారు. కేంద్రంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కళా ప్రదర్శనలు ఇవ్వాలని సూచించారు. దేశం కోసం, దేశ ప్రజల కోసం ప్రజా కళాకారులుగా ప్రజా గొంతుగా మనందరం ఐక్యతతో ముందుకెళ్లి కేంద్ర ప్రభు త్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజలకు వివరిం చాలన్నారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబ రాజు, యాదగిరి, సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్పుల వెంకన్న, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం జె వినోద్, కళ్యాణ్, భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

వీర జవాన్‌ల త్యాగాలకు గుర్తుగా రక్తదాన శిబిరం

నవతెలంగాణ-ఎల్బీనగర్

భారతదేశ రక్షణ కోసం పుల్వామా ఉగ్ర దాడిలో తమ ప్రాణాలను తణప్రాయంగా అర్పించిన భారత వీర జవాన్‌ల త్యాగాలకు గుర్తుగా మంగళవారం మహాత్మా గాంధీ లా కాలేజీలో 100 యూనిట్ల మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి దేప పౌండేషన్ చైర్మెన్ దేప భాస్కర్ రెడ్డి, ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అంజపల్లి నాగ మల్లు ముఖ్య అతిథులుగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లా డుతూ దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన వీర జవాన్‌ల త్యాగా లను గుర్తించి విద్యార్థులు రక్తదానం చేయడం అభినం దనీయమన్నారు. ప్రతీ ఒక్కరు దేశభక్తి, క్రమశిక్షణతో మన దేశ పురోగతికి సోదరిభావంతో కషిచేయాలని కోరారు.గత 33 సంవత్సరాలుగా మహాత్మా గాంధీ లా కళాశాల చైర్మెన్ గంగుల గోవర్ధన్ రెడ్డి సేవా కార్యక్రమాలు చేస్తూ కోవిడ్ సమయంలో పేద ప్రజలకి నిత్యవసర వస్తువులు, శానిటైజర్లు మాస్కులు పంపిణీ చేయడం, సేవా కార్యక మాలు ప్రోత్సహించారని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, లా కళాశాల విద్యా ర్థుల ప్రశాంత్, మైకేల్, రవి, నితీష్, వెంకటరమణారెడ్డి, శ్రావ్య, గీత, ఉస్మానియా ఆస్పత్రి వైద్య బందం డా. చైతన్య సురేఖ, స్నేహ, తదితరులు పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో దాదాపు 100 మందికి పైగా లా కళాశాల విద్యార్థులు రక్తదానం చేశారు.



పర్యావరణ పరిరక్షణకు అందరూ పాటుపడాలి



- బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్

నవతెలంగాణ-సరూర్‌నగర్

పర్యావరణ పరిరక్షణకు అందరం పాటుపడాలని బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ అన్నారు. మంగళవారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా లయన్స్ క్లబ్ నలగొండ గ్రేటర్ ఆధ్వర్యంలో చిత్రా లేఅవుట్ కాలనీ లో నిర్వహించిన ఈ- వేస్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం ఎంతో కృషి చేస్తున్నదన్నారు. అందులో భాగంగానే కోట్లాది మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు చేపడుతున్నదన్నారు. భావితరాల వారికి ఎలాంటి ఆస్తిపాస్తులు ఇవ్వకుండా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిద్దామని అన్నారు. కాలనీ వాసులు తమ పాత ల్యాప్‌టాప్‌లు, ఫోన్ లు, కంప్యూటర్ లు ఇతర ఎలక్ట్రా నిక్ పరికరాలు అందచేశారు. వీటిని రీసైక్లింగ్ యూనిట్‌కు పంపించి పర్యావరణ హిత వస్తువుల తయారికి ఉపయో గిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గవర్నర్ తీగల మోహన్ రావు, క్లబ్ అధ్యక్షులు చేరుపల్లి నర్సింహా, దుబ్బాక వెంకట్ రెడ్డి, సాగర్ రెడ్డి, రవీందర్ రావు, సుధాకర్ రెడ్డి, అంజల్ రావు, నాగార్జున రెడ్డి, చక్రా రెడ్డి, ఆనంద్,భాస్కర్ రెడ్డి, సురేష్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కళా సిల్క్స్ హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ ప్రారంభం

నవతెలంగాణ-సరూర్‌నగర్

ఆర్కేపురం డివిజన్‌లోని అల్కాపురి భవన్‌లో కళా సిల్క్స్ హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించినట్టు నిర్వాహకులు వినోద్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని రకాల చేనేత కళాకారులతో తయా రు చేయబడిన కాటన్ చీరలు, చేనేత వస్త్రాలు ఎగ్జిబి షన్‌లో అందుబాటులో ఉంటాయన్నారు. చేనేత వస్త్రదా రులకు అండగా నిలవడానికి ఇలాంటి ఎగ్జిబిష న్‌లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఇలాంటి చేనేత వస్త్ర మేళాలతో చేనేత కార్మికులకు ఉపాధి అవకా శాలు పెరుగుతాయని చెప్పారు. మంగళగిరి, ధర్మవరం, కలంకారి, ఉప్పాడ, వెంకటగిరి, జైపూర్ స్టోన్స్ జువెలరీ, హర్యానా బెడ్ కవర్లు, వివిధ రాష్ట్రాల ఉత్పత్తులు మరెన్నో మోడళ్లలో అందుబాటులో ఉంటాయన్నారు.



వీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షునికి సన్మానం



నవతెలంగాణ-సంతోష్‌నగర్

అసెంబ్లీ ముట్టడిలో భాగంగా తనను ముందస్తుగా అరెస్టు చేశారని వడ్డెర రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గుంజి సంతోష్ కుమార్ తెలిపారు. మంగళ వారం నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి సక్సెస్ మీట్‌లో ఆయనను ఆ సంఘం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్లు తమ్మి శెట్టి శివకష్ణ, బత్తుల ఉపేంద్రలు వీఆర్పీఎస్ ప్రధాన కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని గత ఏడాది తన ఆధ్వర్యంలో రెండుసార్లు అసెంబ్లీ ముట్టడి చేసి నట్టు చెప్పారు. వడ్డెరల విద్య ఉద్యోగ అభివద్ధి ధ్యేయంగా వీఆర్‌పీఎస్ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మారుతి, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్యూ ప్రెషర్ వైద్య శిబిరం తేదీ పొడగింపు



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపల్‌లోని ఆదిలాబాద్ రోడ్డులో శివాస్ బాయ్స్ హాస్టల్‌లో నిర్వహిస్తున్న ఆక్యు ప్రెషర్ వైద్య శిబిరాన్ని ఈనెల 19 వరకు పొడిగిస్తున్నట్టు ఘట్కేసర్ మాజీ ఎంపీటీసీ మేకల నర్సింగరావు తెలిపారు. ప్రజలు దీన్ని సద్వినియోగించు కోవాలన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ.. ఈ చికిత్సను ప్రతీ ఒక్కరు చేయించుకోవచ్చని, గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ, థైరాయిడ్, కాలేయ వ్యాధులు, కిడ్నీ వ్యాధులు తదితర వ్యాధులను నయం చేసేందుకు డాక్టర్లు ఆక్యూ ప్రెషర్ చికిత్సను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ చికిత్సను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి 8 గంటల వరకు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎలాంటి మందులు లేకుండా ఆక్యు ప్రెషర్ మ్యాగ్నెటిక్ వైబ్రేషన్ సుజోక్ చికిత్స విధానంలో వైద్యం వైద్యులు డాక్టర్ డీకే వైష్ణవ్ ద్వారా జరుగుతున్నట్టు తెలిపారు రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 100 చెల్లిస్తే వారం రోజులపాటు ప్రతీరోజు 15 నుంచి 20 నిమిషాలు చికిత్స అందిస్తామని చెప్పారు.

స్వామి వివేకానంద సామజిక చైతన్య ప్రవక్త



నవతెలంగాణ-కల్చరల్

స్వామి అనగానే ఏ సాధువో, సన్యాసి అనో అనుకుంటారని కానీ వివేకానంద సమాజాన్ని ప్రధానంగా యువత ను చైతన్య పరచి ప్రజలకు సేవ చేసే దిశగా స్ఫూర్తి నింపిన సామాజిక ప్రవక్త అని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభ నిర్వహణలో కళా సుబ్బారావు కళా వేదిక పై జరుగుతున్న ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే.వీ.రమణ జన్మదిన సప్తాహంలో భాగంగా బండి రాజుల శంకర్ బృందం వివేకానంద బుర్ర కథను రసవత్తరంగా చెప్పారు. సభా కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఆచార్య ఇనాక్ తో పాటు పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ కోలేటి దామోదర్ పాల్గొని శంకర్ రచించిన స్వామి వివేకానంద సూక్తి శత ను ఆవిష్కరించారు. దామోదర్ మాట్లాడుతూ రమణాచారి అందరికీ ఆప్తుడు, సహృద యంతో అధికారిగా ఉన్నప్పుడు ప్రస్తుతం సలహాదారుగా ప్రభుత్వం లోనూ ప్రజలకు సహాయం చేసే ఉన్నతుడు అని కొనియాడారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి అధ్యక్షత వహించిన సభ లో బండి శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు.

గోషామహల్‌లో గెలుపోటములను ప్రభావితం చేసే శక్తి నాయీ బ్రాహ్మణులది

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



గోషామాల్ నియోజకవర్గంలో వివిధ పార్టీల గెలుపు ఓటములను ప్రభావితం చేసే శక్తి నాయీ బ్రాహ్మణులకు ఉందని నాయీ బ్రాహ్మణ నాయకుడు యు.శ్రీనివాస్ నాయీ అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని ఆగాపుర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 5 వేలకు పైచిలుకు ఓట్లు నాయీ బ్రాహ్మణ సామాజిక వర్గానికి ఉన్నాయని చెప్పారు. నాయీ బ్రాహ్మణుల అభివృద్ధికి మద్దతు ఇచ్చే పార్టీలకే తమ సామాజిక వర్గం మద్దతు ఉంటుందని తెలిపారు. నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ కు నిధులు కేటాయించి పాలకమండలి ఏర్పాటు చేసి రుణాలు అందించడం వల్లనే నాయీ బ్రాహ్మణులు అభివృద్ధి చెందుతారని చెప్పారు. నాయీ బ్రాహ్మణులకు గతంలో సీఎం కేసీఆర్ ఎమ్మెల్సీ ఇస్తానని అసెంబ్లీ సాక్షిగా హామీనిచ్చారనీ, ఈసారైనా సముచితస్థానం కల్పించాలని కోరారు. సీఎం కేసీఆర్ గతంలో గ్రామీణ ప్రాంతాల్లో 30 వేల మోడ్రన్ సెలూన్స్ అందిస్తామనీ, చెట్ల కింద చెరువుగట్ల కింద నాయీ బ్రాహ్మణులు పనిచేసే విధానం రూపుమాపుతామని మంత్రి హరీష్ రావు, సీఎం చేసిన ప్రకటనలు ప్రకటనల వరకే పరిమితం అయ్యాయని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులకు 2017 -18లో బ్యూటీషన్ ట్రైనింగ్ 33 జిల్లాల నాయీ బ్రాహ్మణులకు హైదరాబాద్‌లో శిక్షణ ఇస్తామని చెప్పినట్టు గుర్తు చేశారు. రెండు వేల మందికి ట్రైనింగ్ ఇచ్చారనీ, వారికి 100శాతం సబ్సిడీతో రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఇస్తాను హామీనిచ్చారనీ, ఇప్పటివరకు ఎలాంటి రుణాలు ఇవ్వలేదని చెప్పారు. ప్రభుత్వ హాస్పిటల్స్, పోలీస్ శాఖలో, ప్రభుత్వ హాస్టల్లో ఖాళీగా ఉన్న బార్బర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రధాన ఆలయాల కళ్యాణ కట్టల్లో తలనీలాలు తీసేందుకు నాయీ బ్రాహ్మణ పోస్టులను భర్తీ చేయాలన్నారు. నాయీ బ్రాహ్మణులకు ఆత్మగౌరవ భవనం స్థలం కేటాయించిన ఆ పత్రాలు ఇప్పటివరకు అందించలేదని చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసి భవన నిర్మాణ పనులను చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

నేడు ప్రపంచ చిన్నపిల్లల క్యాన్సర్ అవగాహనా దినోత్సవం



నవతెలంగాణ-అంబర్‌పేట

ఇతర అనేక వ్యాధులను అదుపుచేయటంలో గణనీయమైన విజయం సాధించిన భారతదేశం ప్రస్తుతం వేగంగా విస్తరిస్తున్న కాన్సర్ల నుంచి సవాలు ఎదుర్కొంటున్నది. దేశంలో ఏటా 50వేల మంది పిల్లలు వివిధ రకాల కాన్సర్లతో బాధపడుతున్నారు. రోగనిర్ధారణలో ఆల స్యం కావడం, ఆరోగ్య సంరక్షణ, ఆర్థికస్థితి, సామాజిక భావోద్వేగాలకు గురి కావడం వంటివి చికిత్సను మధ్యలోనే వదిలివేయడానికి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. ప్రజల్లో ఈ కాన్సర్లపై అవగాహనా కల్పించేందుకు ప్రతి ఏడాదీ ఫిబ్రవరి 15వ తేదీన ప్రపంచ చిన్నపిల్లల క్యాన్సర్ అవగాహనా దినోత్సవంగా పాటిస్తారు. 14 ఏండ్ల లోపు పిల్లల కు వచ్చే క్యాన్సర్ ను చైల్డ్ హుడ్ క్యాన్సర్ అంటారు. క్యాన్సర్ రకా లు, వాటి లక్షణాల గురించి చిన్నపిల్లల క్యాన్సర్ అవేర్‌నెస్ డే సంద ర్భంగా కామినేని హాస్పిటల్స్ సీనియర్ పీడియాట్రిక్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎస్.జయంతి మాట్లాడుతూ " పిల్లలకు క్యాన్సర్ ఉందని సూచించడం లో అలసట, తలనొప్పి, కీళ్లనొప్పి, వాపు, జ్వరం లేదా రాత్రిపూట చెమ టలు పట్టడం, మెడ లేదా చంకలలో వాపు లేదా శోషరస కణుపులు, సులభంగా గాయపడటం, రక్తస్రావం వంటివి ముఖ్య లక్షణాలు. వీటిలో ఏవైనా ఉంటే వీలైనంత త్వరగా పీడియాట్రిక్ ఆంకాలజిస్ట్ నుంచి వైద్య సలహా పొందడం చాలా అవసరం" అని తెలిపారు. "చిన్నపిల్లల క్యాన్సర్ గురించి తల్లిదండ్రులు ఇతరేతర కారణాల వల్ల వచ్చే అనారోగ్య సమస్య లు, తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్‌లు, తీవ్రమైన వైరల్ ఇన్‌ఫెక్షన్‌లు, బరువు తగ్గడం లేదా ఆకలి లేకపోవడం, తలనొప్పి లేదా తట్టుకోలేని జ్వరం వంటివి పిల్లల్లో క్యాన్సర్‌కు కారణాలు కావోచ్చు. తల్లిదండ్రులు వీటిపై అశ్రద్ధ చూపకుండా వీలైనంత త్వరగా వైద్య సలహా తీసుకోవాలి" అని అన్నారు. లుకేమియా, లింఫోమాస్, ప్రాణాంతక ఎపిథీలియల్ నియో ప్లాజమ్స్, వెన్నుపాము కణితులు, మూత్రపిండాల కణితులను అత్యంత సాధారణ క్యాన్సర్ రకాలుగా చెప్పవచ్చు. పిల్లలలో కనిపించే ప్రధాన క్యాన్సర్లు లుకేమియా, ఎవింగ్ సార్కోమా వంటి మెదడు/వెన్నెముక కణి తులు. పిల్లలలో ఇటీవల గుర్తించబడిన కొత్త రకాల క్యాన్సర్లలో లుకేమి యా, లింఫోమా కూడా ఉన్నాయి. శరీరంపై అసాధారణ గడ్డలు, నిరంత ర తలనొప్పి లేదా వాంతులు, బరువు తగ్గడం లేదా అలసట వంటివి వారి పిల్లల ఆరోగ్యంలో ఏవైనా మార్పుల గురించి తల్లిదండ్రులు ఎప్పటి కప్పుడు తెలుసుకోవాలి. ఈ క్యాన్సర్‌లకు చికిత్స చేయడానికి ముందస్తుగా గుర్తించడం కీలకం. తల్లిదండ్రులు ఈ లక్షణాల గుర్తించి అప్రమత్తం గా ఉండటం ఎంతో అవసరం అని తెలిపారు. ఏటా ప్రపంచ వ్యాప్తంగా వేలాది మంది చిన్నారులు రెటినోబ్లాస్టోమా అనే కంటి క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ఇది కంటి క్యాన్సర్‌లో అత్యంత సాధారణ రకం, ఒకేసారి రెండు కళ్లనూ ప్రభావితం చేస్తుంది. కంటి చూపులో కనిపించే తెల్లటి మెరుపు వంటి లక్షణాలతో కంటిలోని మార్పులను కలిగి ఉంటాయని తెలిపారు.

మనిషిని మనిషిగా చూడని మనుస్మృతిని నిషేధించాలి

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



మూతికి ముంత.. ముడ్డికి తాటకుకట్టించి తరతరాలుగా తోటి మనుషులను బానిసలుగా మార్చిన మనిషిని మనిషిగా చూడటానికి నిరాకరించిన మనుస్మృతిని వెంటనే నిషేధించాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అంసోల్ లక్ష్మణ్, లంబాడీ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యకులు దాస్ రామ్ నాయక్ డిమాండ్ చేశారు. ప్రాచీన భారత రాజ్యాంగం - శిక్షాస్మతి పేరుతో మనుస్మతి ఆవిష్కరణను ఉపసంహరించుకోవాలనీ, తిరిగి మనుస్మతి అమలుకు జరుగుతున్న కుట్రలను మానుకొవాలని డిమాండ్ చేస్తూ బీఎంపీ, డీబీఎఫ్, బీవీఎం, ఎల్‌ఎచ్ పీఎస్, వైఎచ్ పీఎస్, బహుజన క్రాంతి మోర్చా, బహుజన ముక్తి మోర్చా తదితర సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం హిమాయత్ నగర్, లిబర్టీలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీర్ దళ్, సమరతస మతా వేదిక ఆధ్వర్యంలో సమతామూర్తుల ప్రేరణ సభ ముసుగులో జరుగుతున్న మనుస్మతి అధర్మ శాస్త్రాన్ని ప్రాచీన రాజ్యాంగం - శిక్షాస్మతిగా గ్రంధావిష్కరణ చేయడం అప్రజాస్వామ్యకమన్నారు. ప్రాచీన రాజ్యాంగం అని చెబుతూ మనుస్మతిని ఆవిష్కరిస్తున్నారంటే భారత రాజ్యాంగాన్ని అవహేలనా చేస్తూ యావత్ ములనివాసి ప్రజానీకాన్ని మళ్ళీ బానిసత్వంలోకి నెట్టే ప్రయత్నం చేసి అవమానిస్తున్నారని ఆరోపించారు. తొలి పత్రిని నిత్యం అంబేద్కర్‌ను అవమానిస్తూ కటకటాల పాలైన హమారా ప్రసాద్ కు ఇవ్వడాన్ని చూస్తుంటే యావత్ తెలంగాణలో శాంతి భద్రతల సమస్యను సృష్టించి, ప్రజల మధ్య విభేదాలను పెంచి పోషించే కుట్ర జరుగుతుందని అనుమానం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం అందించిన స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావాన్ని సమానత్వ హక్కులను నిరాకరించి తిరిగి అధర్మ శాస్త్రాన్ని అమలు చేయడం కోసం బ్రహ్మణవాదులు, మనువాదుల కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామ్య దేశంలో అసమానతలను సష్టించి శూద్రులైన ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను బానిసలుగా చేసే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ పోలీసులు ఈ పుస్తకవిష్కరణను నిలిపివేసి, శాంతి భద్రతలను కాపాడాలని కోరారు. లేకపోతే పుస్తకవిష్కరణను అడ్డుకుంటామనీ, జరగబోయే పరిణామాలకు ప్రభుత్వం, పోలీసులు బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాంసేఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుమార్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, బీవీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఠల్, వైఎస్సార్‌సీపీ నాయకులు పావని, ముస్లిం మోర్చా నాయకులు అరిప్, బీవీఎం రాష్ట నాయకులు బుల్లేట్, ఎల్.ఎచ్.పి.ఎస్ నాయకులు శాంతి, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

మనుస్మృతి గ్రంథ ఆవిష్కరణ సభను రద్దు చేయాలి



నవతెలంగాణ-ఓయూ

బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మనుస్మృతి గ్రంథ ఆవిష్కరణ సభను బుధవారం హిమాయత్ నగర్‌లో జరిగే కార్యక్రమాన్ని రద్దు చేయాలనీ, ఈ సభ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుని శిక్షించాలని బహుజన విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. దేశం ప్రజాస్వామ్యమైన, ప్రజలంతా భారత రాజ్యాంగం ఆధీనంలో సర్వహక్కులతో స్వేచ్ఛగా జీవిస్తున్న సందర్భంలో ప్రతి జీవి హక్కులను కాలరాసే విధంగా ప్రాచీన కాలం నాటి మనుస్మతిని తిరిగి దేశంలో మనుధర్మాన్ని తీసుకురావాలని కొందరు మతోన్మాదులు చేస్తున్న ప్రయత్నాన్ని తిప్పి కొట్టడానికి ఓయు బహుజన విద్యార్థి సంఘాలుగా పోరాటాన్ని కొనసాగిస్తాయని బహుజను స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, బహుజన్ స్టూడెంట్స్ జేఏసీ చైర్మన్ వేల్పుల సంజయ్ అన్నారు. మనుధర్మ శాస్త్రం అధర్మాన్ని మళ్లీ కొనసాగించాలని కొంతమంది దుర్మార్గులు, మతోన్మాదులు రాష్ట్రంలో తీవ్రంగా ప్రయత్నిస్తున్నారనీ, అలాంటి వారిని కఠినంగా శిక్షించాలని ఓయూ సీఐ రమేష్ నాయక్‌కు పిటిషన్ అందజేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి, బీఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షుడు సోమల అంబేద్కర్, డీబీసీఏ కో-ఆర్డినేటర్ దర్శన్, హర్షద్, సందీప్, శివ, సుశాంక్, ఆనంద్ కుమార్, సత్యం, దిలీప్, రాజేష్ పాల్గొన్నారు.



కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రను కొనసాగింపుగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న హాత్ సే హాత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ ఇచ్చిన సందేశాన్ని ప్రజలకు తెలియజేయుట కోసం మంగళవారం నియోజకవర్గంలోని అల్ - కరీం హెూటల్ జహీరా నగర్ వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి ఇబ్రహీం నగర్, నూర్ నగర్, గురుబ్రహ్మ నగర్ (వెంకటేశ్వర నగర్ డివిజన్)లలో హాత్ సే హాత్ జోడో యాత్రను ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో పాదయాత్ర నిర్వహిస్తూ సందేశాన్ని కరపత్రం ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులతో పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు. **నవతెలంగాణ-బంజారాహిల్స్**

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-అంబర్‌పేట

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని పటేల్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న డ్రయినేజీ పైప్ లైన్ పనులను స్థానిక అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించిన అనంతరం మాట్లాడారు. డ్రయినేజీతో స్థానికులకు ఇబ్బంది కలుగుతుండటంతో నూతన డ్రయినేజీ పైప్ లైన్ నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆమనూరి సతీష్, మహేష్ ముదిరాజ్, గోల్డ్ శ్రీను, వినయ్, స్థానిక బస్తీ ప్రజలు పాల్గొన్నారు.





డిప్యూటీ స్పీకర్ పద్మారావుకు వినతిపత్రం

నవతెలంగాణ-ఓయూ

మనికేశ్వరినగర్ కమాన్ సమీపంలో ఓ ప్రభుత్వ హాస్పిటల్‌ను ఏర్పాటు చేయడం ద్వారా వడ్డెర బస్తీతోపాటు పరిసర ప్రాంత ప్రజల వైద్య అవసరాలను తీర్చేందుకు కృషి చేయాలని మనికేశ్వరి నగర్ ప్రాంత వాసులు మంగళవారం డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ కు విజ్ఞప్తి చేశారు. వివిధ స్థానిక సంఘాల నాయకులు మంగళవారం పద్మారావు గౌడ్‌ను సికింద్రాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. వారితో చర్చించిన పద్మారావు గౌడ్ స్థానికుల అభ్యర్థనను పరిశీలిస్తామని హామీనిచ్చారు. పద్మారావును కలిసిన వారిలో బీఆర్ఎస్ యువజన విభాగం గ్రేటర్ అధ్యక్షుడు అలకుంట హరితో సహా అన్ని పార్టీల నాయకులు ఉన్నారు.

పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలి



నవతెలంగాణ-అంబర్‌పేట

పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని బాగ్ అంబర్ పేట కార్పొరేటర్ పద్మావతి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం బాగ్ అంబర్ పేట డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్‌లో కార్పొరేటర్ పద్మ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పారిశుధ్య సమస్యపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీధుల్లో ఎక్కడపడితే అక్కడ ఇష్టం వచ్చిన రీతిలో రోడ్లపై చెత్త పడవేయకుండా, ఇంటింటికీ వచ్చే స్వచ్ఛ ఆటోలోనే చెత్త వేయాలని సూచించారు. ఇలా చేస్తే మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా మన ఆరోగ్యాలను కాపాడుకున్న వాళ్ళమవుతామని అవగాహన ర్యాలీ ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు చుక్క జగన్, బీజేపీ నాయకులు మిరియాల శ్రీనివాస్, ఆనంద్ యాదవ్, జీహెచ్ఎంసీ ఎస్ ఎఫ్ ఏ లు, ఆంజనేయులు, ఆదిల్, హరినాథ్, రాంకీ సంస్థ సూపర్వైజర్లు, సుధాకర్, రేణుక, భార్గవి, పూజా జస్వాల్ పాల్గొన్నారు.

సనత్‌నగర్ డివిజన్‌లో నేడు మంత్రి తలసాని, అధికారులు పర్యటన

నవతెలంగాణ-సనత్‌నగర్

సనత్‌నగర్ డివిజన్‌లోని శ్యామలకుంటలో ప్రభుత్వ స్థలంలో నీరుపేద ప్రజలు స్థలాలను నిర్మించుకుని నివాసిస్తున్న కాలనీలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్, రెవెన్యూ, దేవాదాయశాఖ అధికారులు పర్యాటించనున్నారు.



సైక్లింగ్ చేయడం వల్ల శరీరానికి వ్యాయామం

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రతి రోజూ సైక్లింగ్ చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయనీ, ముఖ్యంగా శరీరానికి మంచి వ్యాయామం లభిస్తుందని డాక్టర్ ఎం.మనోజ్ రెడ్డి సూచించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయుష్మాన్ భారత్ హెల్త్, వెల్‌నెస్ సెంటర్స్ దేశ వ్యాప్తంగా లక్ష 56 వేల మంది 'మెగా సైకిల్ థాన్' నిర్వహించారు. అందులో భాగంగా నగరంలోని వెల్ నెస్ సెంటర్ డాక్టర్లు కలిసి సైకిల్ తొక్కడం వల్ల ప్రయోజనం, స్కూల్ విద్యార్థులకు పరిశుభ్రత, మంచి ఆహారపు అలవాట్లు, రోగులకు టెలి మెడిసిన్ తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు.



కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బందులు

నవతెలంగాణ-అంబర్‌పేట

కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ అన్నారు. మంగళవారం హిమాయత్ నగర్ డివిజన్ పరిధిలోని విహార్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న డ్రయినేజీ పైప్ లైన్ పనులను ప్రారంభించి దాన్ని పూర్తి చేయకుండా మధ్యలోనే కాంట్రాక్టర్ పని ఆపిన విషయం తెలుసుకుని కార్పొరేటర్ మున్సిపల్ అధికారులు డీఈ దుర్గాప్రసాద్, దివ్య, శివ, జలమండలి మేనేజర్ మహేందర్ రెడ్డిని పిలిచి మిగతా పని వారం రోజుల్లో అయిపోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జి.రామన్ గౌడ్, నర్సింగ్ గౌడ్, మహేష్, లాల్, జైస్వాల్, కొండయ్య, శేఖర్, ప్రవీణ్, హితేష్, జై, రాజు గౌడ్, భాను, తదితరులు పాల్గొన్నారు.



'వెంకటేశ్వరా మోటార్స్'లో హీరో జూమ్ ప్రారంభం

నవతెలంగాణ-హిమాయత్ నగర్

నారాయణగూడలోని ప్రముఖ హీరో షోరూం 'వెంకటేశ్వరా మోటార్స్' కొత్త మోడల్ వాహనం 'జూమ్' సంస్థ యజమాని పివిఆర్ కశ్యప్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఊర్మిలేష్, షోరూం మేనేజర్ ఎస్.కుమార్, షోరూం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సిరి ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-బంజారాహిల్స్

నిత్యం అనుక్షణం బిజీగా ఉండే జర్నలిస్టులు సిరిధాన్యాల వంటకాలు తినటం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చునని పద్మశ్రీ డాక్టర్ ఖాదర్ వలి పిలుపునిచ్చారు. ప్రెస్ క్లబ్ హైదరాబాద్, రైతునేస్తం ఫౌండషన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమాజిగూడలో పాత్రికేయులకు మంగళవారం సిరిధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహనా సదస్సు జరిగింది. కొర్రలు, అండు కొర్రలు, సామలు, అరికెలు, ఊదలు చిరు ధాన్యాల్లో పుష్కలమైన ఫైబర్ ఉందని ఖాదర్ వలి వివరించారు. జర్నలిస్టులు తీవ్రమైన పని వత్తిడిలో మధుమేహానికి గురవుతున్నారని అయన ఆందోళన వ్యక్తం చేశారు. చిరు ధాన్యాల ఆహారం నిరంతరం తీసుకోవటం వల్ల మధుమేహం మటుమాయం చేయవచ్చని ఖాదర్ వలి వెల్లడించారు. దీన్ని శాస్త్రీయంగా కూడా నిరూపించినట్టు అయన తెలిపారు. జర్నలిస్టులు ఈ చిరుధాన్యాల ఆహరం తీసుకోవటంతో తాము ఎక్కువకాలం ఆరోగ్యమంగా జీవించటంతో పాటు సమాజానికి సిరి ధాన్యాల విశిష్టత సమాజానికి చెప్పాలని ఖాదర్ వలి సూచించారు. చిరు ధాన్యాలు ఆరోగ్యాన్ని ప్రసాదించేవనీ, వాటిని 9 నెలల పాటు వాడితే వ్యాధులూ దూరం అవుతాయని పేర్కొన్నారు. అయితే కనీసం ఏడు గంటల పాటు నానబెట్టిన తర్వాత ఉడికించి తినాలని ఆయన సూచించారు. కేవలం అంబలే కాకుండా దోశలు, ఇడ్లీ తదితర అన్ని రూపాల్లోనూ చేసుకుని తినొచ్చన్నారు. రాగులు, సజ్జలు, జొన్నలు, వరిగెలు చిరుధాన్యాలే అయితే అవి మేజర్ రకం కిందకు వస్తాయనీ, వీటిలో పీచు శాతం 3.6శాతం ఉంటే చిరుధాన్యాల్లో 8 నుంచి 12శాతం ఉంటుందన్నారు. అధిక పీచు ఉన్న ఆహారం



తీసుకోవడం ద్వారా అది మన రక్తంలోకి చేరి ఆరోగ్యం ఇస్తుందన్నారు. రాగులతోనూ ఆరోగ్యం బాగుటుంది.. కానీ, రోగాలు బాగుకావన్నారు. కొర్రలు కనీసం 7 గంటలు నానబెట్టాలనీ, అపుడే జరీకరణ జరిగి వికసిస్తుందన్నారు. వాటితో చేసిన వంటకాన్ని 6 నెలల పిల్లల నుంచి పెద్ద వారంతా తొనొచ్చన్నారు. అయితే వీటిని కలపకుండా వేటికవే వండుకు తింటేనే శరీరానికి ఉపకరిస్తుందన్నారు. చిరు ధాన్యాలు తింటే గ్యాస్ట్రిక్ సమస్య వస్తుందనే అపోహ ఉందనీ, అంబలి తాగితే గ్యాస్ట్రిక్ సమస్య నయం అవుతుంది తప్ప పెరగదన్నారు. రోజుకు రెండు పిడికిళ్ల ధాన్యం ఆహారంగా సరిపోతుందన్నారు. రెండు గంటలకు ఒకసారి తినమనే సూచనలు పొరపాటనీ, ఆకలి అయినపుడు మాత్రమే తినాలని సూచించారు. ఒకపూట తినే వాడు యోగి, రెండు పూటలు తింటే భోగి, మూడు పూలలు తినేవాడు రోగి అని అభివర్ణించారు. అన్ని రకాల ఆకుకూరలు, కూరగాలు మంచివేనని, అన్నీ తీసుకోవచ్చన్నారు. సిరిధాన్యాలు, పాకసిరి అనే రెండు పుస్తకాలను ఖాదర్ వలి,రైతు నేస్తం ఫౌండషన్ చైర్మన్ పద్మశ్రీ గ్రహీత డాక్టర్ యడవల్లి వెంకటేశ్వర రావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్.వేణుగోపాల నాయుడు, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రావు, సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరి ప్రసాద్ ఆవిష్క రించారు. సిరిధాన్యాల పై జర్నలిస్టుల్లో మరింత అవగాహన కల్పించటానికి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని డాక్టర్ వెంకటేశ్వర రావు ఈ సందర్భంగా చెప్పారు. 2023 మిల్లెట్ ఆఫ్ ద ఇయర్ గా ప్రకటించడం జరిగిందనీ, మనకు తెలిసిన ఈ పరిజ్ఞానాన్ని పది మందికి పంచాలని సూచించారు. ఈ సదస్సులో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్.వేణుగోపాల నాయుడు, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రావు, సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరి ప్రసాద్, సభ్యులు ఎ.పద్మావతి, బాపురావు, వసంతకుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. సిరిధాన్యాల ఆహారం తీసుకోవటం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవనీ, ప్రకృతి సిద్ధమైన కషాయాలు తీసుకుంటే రోగాల బారినుంచి బయటపడవచ్చని జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు ఖాదర్ వలి సమాధానాలు చెప్పారు.

రాష్ట్రంలో మూతపడ్డ పరిశ్రమలను తెరిపించాలి

నవతెలంగాణ-అడిక్‌మెట్

రాష్ట్రంలో మూతపడ్డ పరిశ్రమలను తెరిపించాలనీ, కనీస వేతనాలను సవరించాలని భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు బి.రవీంద్ర రాజు వర్మ డిమాండ్ చేశారు. మంగవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భారతీయ మజ్దూర్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో రవీంద్ర రాజు వర్మ, జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్.మల్లేశం, బీఎంఎస్ జాతీయ బొగ్గు గనుల ప్రభారి కె.లక్ష్మారెడ్డి, దక్షిణ క్షేత్ర సంఘటన కార్యదర్శి దుర్రై రాజ్ హాజరై మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ 9 ఏండ్లలో తెలంగాణాలో కార్మికులు దగా పడ్డారన్నారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఇప్పటి



వరకు కనీస వేతనాలు పెంచటానికి ముఖ్యమంత్రి సుముఖత చూపకపోవడం విడ్డూరం అన్నారు. కనీస వేతనాల విడుదల కాక, 36 రకాల కనీస వేతనాల నోటిఫికేషన్ లు 8 ఏండ్లుగా సీఎం కేసీఆర్ టేబుల్ పై పడి ఉండటం చూస్తే కార్మికుల పట్ల చిత్త శుద్ధి ఎంత ఉందో అర్థం అవుతోందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన ప్రకారం "సమాన పనికి సమాన వేతనం" బుట్టదాఖలు అయిందన్నారు. నిజాం దక్కన్ షుగర్, కమలాపురం బిల్ట్ కంపెనీలు ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని వాగ్దానం చేసి రెండు కంపెనీలు మూసివేసినట్టు తెలిపారు. దీని వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా 50 వేలమంది కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. కార్మికులు సాధించుకున్న తెలంగాణలో కాంట్రాక్ట్ లేబర్‌ను శాశ్వత ఉద్యోగులుగా నియమిస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ భద్రత కరువైందన్నారు. కార్మికుల డిమాండ్ల సాధనకు భారతీయ మజ్దూర్ సంఘం రాజకీయాలకు అతీతంగా పోరాటం చేస్తుందనీ, ఈ న్యాయ పోరాటంలో కార్మికులు సైద్ధాంతిక విబేధాలు, రాజకీయాలు పక్కకు పెట్టి కలసి రావాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బసవతారకంలో స్పెషల్ సెల్ఫ్ హెల్ప్ గ్రూపు

నవతెలంగాణ-బంజారాహిల్స్

క్యాన్సర్ కారణంగా నాలుక పూర్తిగా తొలగించబడి మాట కోల్పోవడమే కాకుండా ఇతరత్రా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సాధారణ జీవనం సాధించవచ్చనే విశ్వాశాన్ని కలిపించే ప్రయత్నంలో భాగంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇనిస్టిట్యూట్‌కు చెందిన హెడ్ అండ్ నెక్ విభాగం వారు వినూత్న కార్యక్రమం చేపట్టారు. ఇటీవల కాలంలో అందుబాటులోనికి వచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, చికిత్సా విధానాల కారణంగా ఇబ్బందులు పాలవుతున్న వారికి ఊరట కలిగించి తద్వారా సాధారణ జీవనాన్ని గడిపే అవకాశం ఏర్పడింది. ఈ సదవకాశాన్ని పేషెంట్లకు అందించి తద్వారా వారిని సాధారణ జన జీవన స్రవంతిలో భాగంగా చేయడం ద్వారా గౌరవప్రదమైన, స్వతంత్ర్యమైన జీవనాన్ని గడిపేందుకు దోహద పడేలా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇనిస్టిట్యూట్‌లోని సర్జికల్ ఆంకాలజీ డిపార్మెంట్ లో భాగమైన హెడ్ అండ్ నెక్ సర్జరీ విభాగంకు చెందిన డా.చంద్ర శేఖర రావు నేతృత్వంలో ప్రత్యేకమైన సెల్ఫ్ హెల్ప్ గ్రూపు ఏర్పాటు చేశారు. అంకాలజీ సర్జన్స్, ఫిజిషియన్స్, స్పీచ్ థెరపిస్టులు వంటి వారితో



ఏరపడిన ఈ సెల్ఫ్ హెల్ప్ గ్రూపులో భాగంగా ఉంటూ స్వర పేటిక క్యాన్సర్ కారణంగా పూర్తిగా మాట కోల్పోయిన పేషెంట్లను గుర్తించి వారిలో ముందుకు వచ్చిన ఔత్సాహికులను గ్రూపులో సభ్యులుగా చేర్చారు. ఇలా గ్రూపులో భాగస్వాములై పెషెంట్ల అవసరాలకనుగుణంగా వైద్యులు, స్పీచ్ థెరపిస్టులు కలసి చికిత్సను అందించడం ప్రారంభమైంది. దీర్ఘ కాలం సాగే ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి పేషెంట్లతో పాటూ వారి కుటుంభ సభ్యులు, స్నేహితుల సహాయ సహకారాలు, మద్దతు ఎంతో అవసరమని గుర్తించిన వైద్య బృందం వారిని కూడా ఈ స్వయం సహాయక బందంలో భాగస్వాములుగా చేసింది. ఈ స్వయం సహాయక బృందం సభ్యులందరూ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇనిస్టిట్యూట్ ఆవరణలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సర్జికల్ ఆంకాలజీ డిపార్ట్మెంట్ లో భాగమైన హెడ్ అండ్ నెక్ సర్జరీ విభాగంకు చెందిన డా. చంద్ర శేఖర రావు మాట్లాడుతూ ప్రయత్నం చేస్తే ఎలాంటి వైకల్యాన్ని కూడా అధిగమించవచ్చని ఈ కార్యక్రమం ద్వారా నిరూపించదలిచామని చెప్పారు. ఇలాంటి ఇబ్బందులతో భాదపడుతున్న వారి సమస్యలకు సమాధానం ఉందనే విశ్వాసం నెలకొల్పడం కూడా కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు. ఇకపై స్వర పేటిక కోల్పోయిన వారు నిశ్శబ్దాన్ని విడనాడి ధైర్యంగా తమ తమ సాధారణ జీవనాన్ని గడుపవచ్చనే సందేశం ఇందులో ఇమిడి ఉందని అంటూ ఇది ఒక్క సంస్థ పనే అనుకోకుండా ఇతర ప్రాంతాలలోని సంస్థలు కూడా చేపడితే అందరికీ ప్రయోజనం కలుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.టిఎస్ రావు, మెడికల్ డైరెక్టర్లు ఢా.ఫణి కోటేశ్వర రావు, మెడికల్ సూపరింటెండెంట్, డా.ఎల్‌ఎం.చంద్రశేఖర రావు, హెడ్ అండ్ నెక్ సర్జికల్ విభాగాధిపతి, డా. హేమంత్, డా.జొనాథన్, పార్థసారథి, స్పీచ్ థెరపిస్టులు పాల్గొన్నారు.

డాక్టర్ కూరెళ్ల అహల్యకు ఓయు నుంచి డాక్టరేట్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంస్కృత లెక్చరర్‌గా పని చేస్తున్న డాక్టర్ కూరెళ్ళ అహల్యకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఈమె ప్రొఫెసర్ నీలకంఠం పర్యవేక్షణలో సంస్కృత భాష, సాహిత్యానికి ప్రొఫెసర్ రవ్వ శ్రీహరి చేసిన కృషి గురించి పరిశోధన చేశారు. కూరెళ్ళ గ్రామంలో జన్మించి చౌటుప్పల్ బాలికల గురుకుల పాఠశాలలో తన విద్యాభ్యాసాన్ని పూర్తిచేసి ప్రఖ్యాత ఉస్మానియా యూనివర్సిటీలో సాంస్కృత విభాగంలో ఎంఏ పట్టాను పొంది, అలాగే ఎంఫిల్ పూర్తి చేసి డాక్టర్ ఫిలాసఫీ పట్టాను ఉస్మానియా యూనివర్సిటీ నుంచి అందుకున్నారు. తన తండ్రి కూరెళ్ళ మల్లయ్య ఎంతో



కష్టపడి చదివించాడని, అలాగే తన బాబాయి కూరెళ్ల చదవడంలో పెంటయ్య మార్గదర్శకత్వంలో ఉన్నత చదువులు చదివి పిహెచ్ డి పట్టాను అందుకున్నారు. ఈ పట్టాను తన తల్లిదండ్రులకు అంకితమిస్తున్నట్టు డాక్టర్ అహల్య తెలిపారు. పీహెచ్‌డీ పట్టాను పొందిన సందర్భంగా అహల్యను మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శైలజ అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అహల్య సంస్కృత భాషను అభివృద్ధి పరచ డంలో కళాశాల ఎంతో కృషి చేసిందని కొనియాడారు. ఆమె డాక్టరేట్ దక్కడం పట్ల కళాశాల అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ చంద్రయ్య, డాక్టర్ బి. రాజు, డాక్టర్ ఎస్. రమేష్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రచన మల్లికా, డాక్టర్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడ ప్రజలకు శుభవార్త

నవతెలంగాణ-కాప్రా



టీఎస్ఆర్టీసీ కుషాయిగూడ డిపో నుంచి 10 శాతం రాయితీతో శుభకార్యా లకు పెండ్లిలకు, విందులకు, విహారయాత్రలకు అద్దెకు బస్సులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని డిపో మేనేజర్ పి.చంద్రకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. కుషాయిగూడ, మల్కాజిగిరి, నాచారం, మల్లాపూర్, కాప్రా, దమ్మాయిగూడ ప్రాంతంలో పెండ్లిలు అధికంగా ఉన్నాయి, కాబట్టి సురక్షితమైన ప్రయాణం చేయాలని డిపో మేనేజర్ చంద్రకాంత్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీపతి కృష్ణ తెలిపారు. ముఖ్యంగా శివ స్వాములు శ్రీశైలం వెళ్లడానికి ప్రత్యేకమైన బస్సు లు స్పెషల్ హెయిర్ కింద ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, 40 మంది ఉంటే సూపర్ డీలక్స్ సిటీ, మెట్రో సిటీ, ఆర్డినరీ బస్సు, ఎక్స్‌ప్రెస్ బస్ కానీ 10 శాతం రాయితీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. శ్రీశైలం వెళ్లడానికి ప్రయివేటు వాహనాల్లో ప్రయాణించడం చాలా ప్రమాదకరమని, సురక్షితమైన ప్రయాణం చేయాలంటే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని తెలిపారు. బస్సు బుకింగ్ వివరాల కోసం 9959226145, 7382924742 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు అని తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-కాప్రా

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలుగునాడు సమితి అధ్యక్షులు గుమ్మడి హరిప్రసాద్ తెలియజేశారు. ఫిబ్రవరి 21వ తేదీ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత (క్రియేటివిటీ)ని వెలికి తీయాలని ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మాతృభాష గొప్పదనం, మాతృభాష పరిమళాలు, విలువలు విద్యార్థులు తెలుసుకోవాలన్నదే ప్రధాన ఉద్దేశం అని ప్రకటనలో పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఈనెల 16, 17 తేదీల్లో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తారన్నారు. గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విద్యార్థులకు మాతృభాష దినోత్సవం సందర్భంగా జరిగే సభలో బహుమతులు, ప్రశంసా పత్రాలు అందిస్తారని తెలిపారు.

ఘనంగా లయన్ ఉమర్‌ఖాన్ పుట్టినరోజు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



హెలెన్ కెల్లర్స్ ఇన్‌స్టిట్యూట్ ఫౌండర్ చైర్మెన్ లయన్ పఠాన్ ఉమర్‌ఖాన్ పుట్టిన రోజు వేడుకను మంగళవారం ఇన్‌స్టిట్యూట్‌లోని జూబ్లీ హాల్‌లో వైభవంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా హెలెన్ కెల్లర్ ఇన్‌స్టి ట్యూట్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైటెక్ సిటీ వారి సౌజన్యంతో బధిర విద్యార్థులకు టీఎస్‌పీఎస్ సీ గ్రూప్ 4 కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా ఎన్ఎండిసీ రిటైర్డ్ జనరల్ మేనేజర్ డా.హనిభిట్ లాభాన్ విచ్చేశారు. అదేవిధంగా ఉమర్‌ఖాన్ సతీమణి ప్రమీల, లయన్ సభ్యులు జాజుల అంజయ్య, ప్రెసిడెంటు శ్రీధర్, ట్రెజరర్ రాజేంద్ర కుమార్, సెక్రటరీ మధుకుమార్, అర్ముగం, గౌసుద్దీన్, శైలజతోపాటు సిబ్బంది పాల్గొన్నారు. టీఎస్‌పీఎస్ సీ గ్రూప్ 4 కోచింగ్‌కు హాజరైన బధిర విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ఇతర సామగ్రిని పంపిణీ చేశారు.

కుటుంబ పాలనను తరిమి కొట్టాలి

నవతెలంగాణ-హయత్ నగర్



మన్సూరాబాద్ డివిజన్ సహర రోడ్ టాంగ్రిల్లా అపార్ట్మెంట్స్ కూడలి వద్ద స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాగోస బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ మీటింగ్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డిలు విచ్చేసి మాట్లాడారు. రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం అవినీతితో రాజ్యమేలుతూ, అత్యధిక ధనవం తులుగా నిలిచారన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలు సరైన సమాధానం చెబుతారని తెలిపారు. అనంతరం పుల్వామా దాడిలో అమరులైన జవాన్లకు మౌనం పాటించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 11000 వేల స్ట్రీట్ కార్నర్ మీటింగుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఆగడాలను ప్రజలకు వివరించడానికి, చైతన్య పరచడానికి మంచి వేదిక అని అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ అన్ని విభాగాలలో ఒక నియంతల వ్యవహరిస్తూ ప్రజలను మోసం చేస్తూ అధ్వానాలు చేస్తున్నట్టుగా కేవలం ప్రకటనలకే పరిమితం తప్ప చేసిందేమి లేదన్నారు. ఎల్బీనగర్ ప్రజలు తెలివైనవారని సరైన తీర్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి, తడకమల్ల విజయ్ కుమార్, ప్రభారి రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు నాంపల్లి రామేశ్వర్, బీజేపీ నాయకులు, కాలనీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చైతన్యం కోసం 'మన ప్రాంతం-మన అభివృద్ధి'



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసిలో విలీనం విషయంపై ప్రజలను చైతన్యవంతులు చేసేందుకు కంటోన్మెంట్ మంచి వికాస్ మంగళవారం బోయిన్‌పల్లిలో 'మన ఆత్మగౌరవం-మన ప్రాంత అభివృద్ధి' పేరుతో మర్డర్ వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంతో విలీనంపై ప్రజలను చైతన్యపరుస్తూ, విలీనం వల్ల కలిగే లాభాలను తెలియజేస్తూ మంచి వికాస్ ప్రతినిధులు కడక్‌పుర, కమిస్సరీ బజార్, పెన్షన్ లైన్ ప్రాంతాల్లో స్థానిక బస్తీ పెద్దలను కలుస్తూ విలీనంపై చైతన్యం తెప్పిస్తున్నారు. బస్తీ పెద్దలు వికాస్ మంచి విలీనంపై చేస్తున్న పోరాటానికి ముక్తకంఠంతో మద్దతు తెలుపుతూ, కంటోన్మెంట్ ప్రాంతం జీహెచ్ఎంసి లో విలీనంతోనే మన ఆత్మగౌరవం మన అభివృద్ధి సాధ్యం అని వారు మేము సైతం సై అన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు సిరాజ్ ఖాన్, అమీద్ భై, లక్ష్మణ్, శ్రీనివాస్, మహ్మద్ షఫీ, సయ్యద్ పాటు వికాస్ మంచ్ అధ్యక్షులు గడ్డం అబెల్, ప్రధాన కార్యదర్శి సంకి రవీందర్, ఎల కంటి ప్రభు గుప్తా, అరుణ్ యాదవ్, బల్వంత్ రెడ్డి, గుడ్డు బాయ్, మహమ్మద్ ఫసి, అంబాల శ్రీనివాస్, నర్సింగరావు, చోటు పాల్గొన్నారు.



శ్రీ కైలాసగిరి మల్లికార్జున దేవస్థానం ఆధ్వర్యంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను దేవాలయ కమిటీ విడుదల చేసింది. ముఖ్యఅతిథిగా బండారి నీలంరెడ్డి, కమిటీ మెంబర్లు జలిగం వెంకటేష్, బుచ్చిరెడ్డి సత్తిరెడ్డి గుమ్మడి జంపాల్ రెడ్డి, నవోదయనగర్ కాలనీ ప్రెసిడెంట్ అశోక్, నవీన్, రమేష్, చింటూ యాదవ్, గొల్లూరి నరహరి, పోసెట్టి, నాదెండ్ల నవీన్, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

మన సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడుకోవాలి

- బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి లక్ష్మారెడ్డి చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురం చౌరస్తా వద్ద నిర్వహించిన సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 284వ జయంతి ఉత్సవాల్లో భాగంగా మహాభోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సంత్ సేవాలాల్ మహరాజ్‌ను లంబాడీలు దేవుడిగా భావించి కొలుస్తారు అని, ఆయన జయంతిని పండుగలా జరుపుకోవడం సంతోషకరం అన్నారు. గిరిజనులకు దశ-దిశను చూపి, హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను తెలియజేయ డానికే సేవాలాల్ మహరాజ్ జన్మించారని చరిత్రకారులు చెబుతారని తెలిపారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారన్నారు. దీంతో సంత్‌సేవాలాల్ ఇతర కులాలవారికి కూడా ఆదర్శమూర్తిగా నిలిచారని తెలిపారు. మన



సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్, బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి నేమూరి మహేష్‌గౌడ్, లంబాడి ఐక్యవేదిక మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు ధీరావత్ హనుమంత్ నాయక్, దశరథ్ నాయక్, చందర్ నాయక్, శ్రీను నాయక్, లక్ష్మణ్ నాయక్, నరసింహా నాయక్, రెడ్డి నాయక్, యాదిరెడ్డి, విఠల్ నాయక్, శ్రీహరి, రాజు నాయక్, దశరథ్ నాయక్, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



నేరేడ్‌మెట్ డివిజన్‌లోని సిబిఎస్ కాలనీ, ఆర్కేపురం ఆఫీసర్స్ కాలనీలో స్వచ్ఛ భారత్ మిద ప్రజా చైతన్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందరూ తమ పరిసరాలు తప్పకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. మల్కాజిగిరి సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ రెడ్డి,ఎస్ఆర్ ప్రసాద్,శివ, మహాపాత్ర, రామ్‌చందర్, జీహెచ్ఎంసీ సిబ్బంది మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మల్కాజిగిరి



నేరేడ్‌మెట్ డివిజన్ లోని సిబిఎస్ కాలనీ, ఆర్కే పురం, ఆఫీసర్స్ కాలనీ లలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా ప్రజా చైతన్య కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ ఎస్ మల్కాజిగిరి సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూపరిసరాల పరిశుభ్రత కు జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బంది చేస్తున్న కృషి కి కాలనీలలో ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. నాయకులు ఎస్ఆర్ ప్రసాద్, శివ, మహ పాత్ర, రామ్‌చం దర్, జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

రేణుక నగర్‌కు రోడ్డు, బస్సు సౌకర్యం కల్పించండి



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ లోని సర్వే నెం. 217, 221 రేణుకా నగర్ బస్తీకి ప్రధాన రాకపోకలకు రోడ్డు సమస్యను తీర్చాలని, అంబేద్కర్ నగర్ చెరువు పక్కన ఎఫ్ టి ఎల్ స్థలంలో రోడ్డు బస్ సౌకర్యం ఏర్పాటు చేసి అక్కడ ప్రజలకు న్యాయం చేయాలని బీజేపీ జవహర్ నగర్ అధ్యక్షుడు రంగుల శంకర్ తో కలిసి రాష్ట్ర బీజేపీ మాజీ ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు కొంపెల్లి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాప్రా మండల తహసిల్దార్ ఎస్తేర్ అనితను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. 'జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ లోని కార్మిక నగర్ సమీపంలోని రేణుకా నగర్ బస్తీ నివాసులు, దాదాపు 100 పైగా నివాసాలతో 15 సంవత్సరాలుగా జీవనాన్ని కొనసాగిస్తూ ఉన్నారు. రేణుకా నగర్ బస్తీని ఆనుకుని ఉన్న ఖాళీ స్థలాల యజమానులు వారి స్థలం నుండి రేణుక నగర్ బస్తీకి రాకపోకలు అనుమతించడం లేదు, చాలాకా లంగా ఈ వివాదం కొనసాగుతూ ఉంది. కానీ పాలకుల నిర్లక్ష్యం వల్ల ఇటువైపు పట్టించుకునే నాథుడే లేక బస్తీ వాసుల సమస్య అరణ్య రోదనగా మారిందన్నారు. ఇటీవల మిషన్ భగీరథ పైప్ లైన్ రేణుకా నగర్ బస్తీ ప్రధాన రోడ్డు సమస్య వల్ల రాకుండా ఆగిపోయింది. జి.హెచ్.ఎం.సి. చెత్త డంపింగ్ యార్డ్ బస్తీ సమీపంలో ఉండ డం వల్ల భూగర్భ జలాలు కలుషితమై తీవ్ర మంచినీటి సమస్యతో అనునిత్యం బాధపడుతున్నారు.బస్తీని ఆనుకుని ఉన్న అంబేద్కర్ నగర్ చెరువు పక్కన ఎఫ్ టి ఎల్ స్థలం లో గుండా ఏ సమస్య లేకుండా రేణుకా నగర్ కు ప్రధాన రాకపోకలకు రోడ్డు వేసుకునే అవకాశం ఉంది. తద్వారా మిషన్ భగీరథ పైప్ లైన్ కూడా రేణుకా నగర్ బస్తీకి వేయవచ్చు. అధికారులు బీఆర్ఎస్ నాయకులు వెంటనే స్పందించి రోడ్డు కనెక్టివిటీ సమస్యను తీర్చాలి. బీజేపీ వివిధ మోర్చాలలో వివిధ స్థాయిల్లో బాధ్యతలు కలిగిన నాయకులు కమల్, సునీల్ నేత, మేకల నాగరాజు, బొమ్మ యాదగిరి, మందుల శ్రీధర్, నర్సాపురం కృష్ణయ్య శనిగరం కనకయ్య, గజం శ్రీనివాస్, రాజు, టపా మల్లికార్జున్ రెడ్డి, బస్తీ వాసులు పాల్గొన్నారు



చౌరస్తాలో సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్స వాలు సేవాలాల్ సమితి ఘనంగా నిర్వహించింది. ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి హాజరయ్యారు.

నవతెలంగాణ-కాప్రా

హిందూ శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ :

హైదర్‌నగర్ బస్తీలోని హిందూ శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయాలని సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్ అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమతను సీపీఐ(ఎం) నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ శ్మశానవాటికలో అంతర్గత రోడ్లు, బై పోల్ స్తంభాలు, విద్యుత్ లైట్లు , స్నానాల గదులు , శ్మశానవాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, బర్నింగ్ స్లాబ్స్ రెండు, సిమెంట్ బల్లలు ఏర్పాటు చేసి వైకుంఠధామం వాహనంలు రెండు ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో స్పందించిన జోనల్ కమిషనర్ మమత హిందూ శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు వారికి సీపీఐ(ఎం) నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి శ్రీను, డి మహేష్ గౌడ్ , సాదా మహేష్ , అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

తొమ్మిదో రోజు 'హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర'



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మాజీ ఎంపీపీ, టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ గుడి ఎదురు నుండి కాకతీయ నగర్, మహేంద్ర నగర్, ఇంద్ర సింగ్ నగర్, వాణి నగర్, వెంకటేశ్వర నగర్, మార్కెట్ రోడ్ లలో కాంగ్రెస్ జెండా ఎగరవేసిన నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి గడప గడపకు జోడో అభియాన్ స్టికర్ వేసి, కరపత్రాలను పంచుతూ బీజేపీ, బీఆర్ఎస్ , ద్వంద్వ నీతిని, అధికారం కోసం మోసపూరిత హామీలతో ప్రజలకు జరిగిన అన్యాయం గురించి వివరించి, కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను, కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని తెలియజేశారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్, ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు ఆవిజే జేమ్స్, ఆనంద్ రావు, ఏ బ్లాక్ సెక్రెటరీ బాలయ్య, ఎక్స్ వర్డ్ నంబర్ ఎండి జాకీర్, జెస్సి పాల్, హాఫిజ్, ఆగమయ్య, ఈశ్వర్, బాలరాజు, సాయి మరియు యువజన నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని చెరుకుపల్లి కాలనీ-1లో సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్ర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు, శ్రీ మహాలక్ష్మి శ్రీ భక్త ఆంజనేయస్వామి ప్రతిష్టాపన మహోత్సవంలో మంగళవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మాజీ కార్పొరేటర్ కే.ఎం.గౌరీష్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని ఆలయ అభివృద్ధిలో ఎల్లవేళలా సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి కాలనీ అధ్యక్షుడు కిషోర్‌చారి, ఆలయ కమిటీ చైర్మెన్ రమేష్ యాదవ్, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి , కాలనీ కార్యదర్శి శ్రీనివాస్, రాందాస్, సూరిబాబు, మల్లేష్, వెంకటేష్, అజయ్, మధుకర్ రెడ్డి ,భగవాన్ రెడ్డి, మనోహర్ మరియు కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

పేరు మోసిన పాత నిందితుడు రిమాండ్

నిందితుడు వద్ద సొత్తు స్వాధీనం
వివరాలు వెల్లడించిన డీసీపీ
టి .శ్రీనివాసరావు.



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పేరు మోసిన పాత నిందితుడిని జీడిమెట్ల పోలీసులు వలవేసి చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ మేరకు షాపూర్ నగర్‌లోని బాలానగర్ జోన్ డీసీపీ ఆఫీసులో డీసీపీ టి.శ్రీనివాసరావు, ఏసీపీ ఏ.గంగారంతో కలిసి వివరాలు వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం, బాల్కీ జిల్లా, జోషి నగర్‌లోని గుడిసె ప్రాంతాల్లో నివసించే కరణ్ సింగ్ అలియాస్ ధరమ్ సింగ్, అలియాస్ ఆనంద్ సింగ్, అలియాస్ కమ్మ సింగ్(34) గత కొన్నేళ్ల క్రితం నగరంలోని సూరారం గ్రామం ప్రాంతంలోని ఓంజెండా ఏరియాలో స్టీల్ సామాన్ల తయారీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. చిన్ననాటి నుండి ఏమి చదువుకోక చెడు అలవాట్లకు బానిస అయ్యాడు. దొంగతనాలే టార్గెట్గా చేసుకున్నాడు. ఇదిలా ఉండగా కర్ణాటక రాష్ట్రంలో గతంలో ఓ రేప్ కేసులో ఇతను నిందితుడు. ఏడేళ్లు జైలు శిక్ష అనుభవించి వచ్చాడు. అంతేకాకుండా ఈ ప్రాంతంలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో నాలుగు, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో రెండు, చిలకలగూడ పోలీస్ స్టేషన్‌లో నాలుగు, తుకారం గేట్ పోలీస్ స్టేషన్లో 3, మల్కాజిగిరి పోలీస్ స్టేషన్‌లో నాలుగు, కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో మూడు కేసులు ఉన్నాయని డిసిపి వివరించారు. పలు కేసుల్లో జైలు శిక్ష అనుభవించి బయటికి వచ్చినా కూడా జీవనశైలిలో మార్పు రాలేదని. హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్, కామారెడ్డి, కమిషనరేట్ పరిధిలో మొత్తం 20 దొంగతనాలలో విలువైన బంగారు, వెండి ,ఆభరణాలు చోరీ చేసి వాటిలో కొన్ని అవసరాల నిమిత్తం అమ్ముకొని మిగతా ఆభరణాలు నగదు ఇంటి వద్ద దాచి పెట్టాడని వివరించారు. పక్కా సమాచారం తెలుసుకున్న జీడిమెట్ల డిటెక్టివ్ డిఐ రామకృష్ణ, ఎస్సై ఎం.ఆంజనేయులు నేతృత్వంలో బృందం ఏర్పడి నిందితుడిని వలపన్ని చాకచక్యంగా పట్టుకున్నారు.



ఇతని వద్ద నుండి 30 తులాల బంగారం ,1.26 కిలోల వెండి, 15 లక్షల నగదు, (మొత్తం 30 లక్షల విలువ) స్వాధీనం కొని రిమాండ్ కు తరలించారు. నిందితుడి పట్టుకోవడంలో తమ పోలీసు సిబ్బంది పనిచేసిన తీరును డీసీపీ శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ విషయాన్ని సైబరాబాద్ సీపీ దృష్టికి తీసుకెళ్లి రివార్డు వచ్చే విధంగా చూస్తానన్నారు కార్యక్రమంలో . జీడిమెట్ల సిఐ పవన్ సిబ్బంది డి .రాజశేఖర్, టి లక్ష్మణ్ నరసింహ రవి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యుల కృతజ్ఞతలు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

నాయి బ్రాహ్మణుల సమస్యలను అసెంబ్లీ వేదికగా మాట్లాడి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ని ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. కులవృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నాయి బ్రాహ్మణులకు కార్పొరేట్ వ్యక్తులు, ఇతర కులస్తులు, ఇతర ప్రాంతాల నుండి వచ్చేవారు సెలూన్ షాపులను ఏర్పాటు చేయడం ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నాయి బ్రాహ్మణులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ద్వారా ప్రత్యేక జీవో జారీ చేస్తే వారికి న్యాయం జరుగుతుందని, అందుకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం అధ్యక్షులు ఎ.రేణయ్య నాయి, ప్రధాన కార్యదర్శి కే పరమేష్ నాయి, చైర్మెన్ రవిబాబు నాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ బి సురేష్ నాయి, గౌరవ అధ్యక్షులు మైలారం యాదగిరి నాయి, సలహాదారులు (సంకల్ప దీక్ష సృష్టికర్త) పంబి శ్రీనివాస్ నాయి, బిక్షపతి నాయి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రచార కార్యదర్శి పి.శివకుమార్ నాయి, తెలంగాణ రాష్ట్ర ప్రజా యువజన అధ్యక్షులు వి. ఎస్.ఆర్.వెంకట్ నియోజకవర్గంలోని డివిజన్ల అధ్యక్షులు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎస్ఎల్‌జీ ఆస్పత్రిలో వృద్ధులకు ఉచిత కన్సల్టేషన్

నవతెలంగాణ-దుండిగల్

కుతుబుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలోని ఒకటైన ఎస్ఎల్‌జీ ఆస్పత్రిలో ఈ నెల 13 నుంచి 18వ తేదీ వరకు 50 సంవత్సరాల వయసు దాటినవారికి ఉచితంగా వైద్యుల కన్సల్టేషన్ సేవలు అందిస్తున్నారు. గైనకాలజీ, యూరాలజీ, కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్, నెఫ్రాలజీ, ఆంకాలజీ, పల్మనాలజీ లాంటి పలు విభాగాలకు చెందిన దాదాపు అన్ని ప్రత్యేక విభాగాల్లో ఉచితంగా వైద్యుల కన్సల్టేషన్ నిర్వహిస్తూన్నారు. అలాగే గుండె పరీక్షలకు సంబంధించి బీపీ, బీఎంఐ, జీఆర్‌బీఎస్, ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు ఉచితంగా చేస్తారని ఆసుపత్రి యాజమాన్యం తెలిపారు. అవసరమైతే టీఎంటీ కూడా ఉచితంగా చేస్తారు. అవికాక ఇంకా సీటీ స్కాన్ల లాంటి ఇతర పరీక్షలు ఏవైన అవసరమని సూచిస్తే, వాటిలోనూ 20 రాయితీ అందిస్తారు. ఆర్థోపెడిక్ ప్యాకేజీలో అయితే... ఆర్థో, ఫిజియోథెరపీ కన్సల్టేషన్లు ఉచితంగా ఉంటాయి. ఎక్స్ రే తీయాలని వైద్యులు సూచిస్తే..ఆ పరీక్షలో 50% రాయితీ ఇస్తారు. అలాగే ఇతర వైద్యపరీక్షలు ఏవి అవసరమైనా వాటిలో 20% రాయితీ ఉంటుంది. ఒకవేళ శస్త్రచికిత్స అవసరమైతే, ఆ ఫీజులో 15% రాయితీ కూడా అందిస్తారు. బీహెచ్ఈఎల్, ఎన్ఆర్ఎస్‌ఏ, సీజీహెచ్ఎస్/కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు వారికి సంబంధించిన ప్యాకేజిలన్నీ అమలు కావడంతో పాటు.. ఉచిత కన్సల్టేషన్ సేవలు అంద చేయనున్నామనీ తెలిపారు.

పెద్దలు ఆరోగ్యాన్ని కాపాడాలనే...

సాధారణంగా 40-50 ఏళ్లు దాటిన తర్వాత ప్రతి సంవత్సరం వైద్య పరీక్షలు చేయించుకుని, తమ ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవాలని ఎస్ఎల్‌జీ ఆస్పత్రుల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డీవీఎస్ సోమరాజు అన్నారు. కానీ చాలామంది పలు రకాల భయాలకు తోడు ఖర్చులకు భయపడి ఈ తరహా పరీక్షలు చేయించుకోరని.. అలాంటి ఇబ్బంది ఎవరికీ ఉండకూడదన్న ఉద్దేశంతోనే 5 రోజులపాటు తమ ఆస్పత్రిలో ఉచిత కన్సల్టేషన్లు అందిస్తున్నామని ఆయన వివరించారు. 040 23785678 అనే నెంబరుకు ఫోన్ చేసి ఇందుకు సంబంధించిన ఎలాంటి అనుమానాలైనా తీర్చుకోవచ్చని, అక్కడే కన్సల్టేషన్ అపాయింట్‌మెంట్లు కూడా బుక్ చేసుకోవచ్చని ఆయన వివరించారు. అలాంటి

ఉద్యమకారులకు న్యాయం చేయాలని మంత్రిని కోరిన అఫ్జల్ ఖాన్

నవతెలంగాణ-శామీర్‌పేట

తెలంగాణ మలిదశ ఉద్యమకారులు కేసీఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి బీఆర్ఎస్ జిల్లా నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ మంగళవారం కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని, బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి లను మర్యాద పూర్వకంగా కలిసి ఉద్యమ కారులకు పదవుల విషయంలో న్యాయం చేయాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు అఫ్జల్ ఖాన్ తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శామీర్ పేట మండల అధ్యక్షులు విలాసాగరం సుదర్శన్, శామీర్ పేట ఉప సర్పంచ్ నర్ల రమేష్ యాదవ్, చాంద్ పాషా,మేడ్చల్ జిల్లా కేసిఆర్ సేవాదళం కార్యదర్శి బత్తుల శశికాంత్ యాదవ్, మహ్మద్ గౌస్, తుంకి క్రిష్ణ, దండు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.